

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 8 మార్చి 2026 పేజీలు 8


# మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- మహబూబ్ నగర్ ఎం.పి. డి. కె.అరుణ
- జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,మేయర్ జి.మమత, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మహిళా అధికారులు
- హెచ్.పి.వి టీకా పోస్టర్ ఆవిష్కరించిన ఎం.పి.,కలెక్టర్



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** మహిళలు తమఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని మహబూబ్‌నగర్ ఎం.పి. డి.కె.అరుణ. అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎం.పి డి.కె.అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.పి డి. కె.అరుణ మాట్లాడుతూ మహిళలు చాలా సందర్భాల్లో కుటుంబం, ఉద్యోగ బాధ్యతల కారణంగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, వృత్తి జీవితాన్ని సమతుల్యంగా నిర్వహించగలరని తెలిపారు. అందువల్ల మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మహిళలను ప్రమాదకరమైన గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షించేందుకు 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఉచిత హెచ్‌పీవి టీకాను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. ఈ టీకా తీసుకునేలా మహిళలు , మీడియా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎం.పి కోరారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్థానికంగా చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా రుణాలు అందిస్తున్నదని తెలిపారు. దేశంలో మూడు కోట్ల మహిళ సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్య పదవులు చాలా వరకు మహిళల చేతుల్లోనే ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా న్యాయమూర్తి, జిల్లా సంక్షేమాధికారి వంటి కీలక పదవుల్లో మహిళలు ఉన్నారని, తాను కూడా మహబూబ్‌నగర్ ఎంపీగా మహిళేనని పేర్కొన్నారు. అందువల్ల మహిళలు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తామాట్లాడుతూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలు గుర్తించి తమతమ రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలందరికీ కలెక్టర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.మహిళల్లో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్నాయని,మంచి పోషకాహారం తీసుకోవాలని,మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.

మిగతా 2లో

## హైకోర్టు స్టే ఆర్డర్‌ను బేఖాతరు చేస్తున్న మున్సిపల్ కమిషనర్

- అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి -రెవ. ఇ. ప్రసాద్





**మక్తల్ సూర్యన్యూస్:** పట్టణంలోని క్రైస్తవ మిషనరీ ఆస్తుల రక్షణ విషయంలో మున్సిపల్ కమిషనర్ అనుసరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారింది. రాయచూర్ రోడ్డులోని సబ్ స్టేషన్ దగ్గర్లో బడుగు, బలహీన వర్గాలకు చెందిన క్రైస్తవ మిషనరీ ఆస్తుల విషయంలో హైకోర్టు 2019లోనే స్టే ఆర్డర్ జారీ చేసినప్పటికీ, కమిషనర్ ఆ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఎంబి ప్రాపర్టీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కస్టోడియన్, ప్రాపర్టీ చైర్మన్ రెవ. ఇ. ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నా కమిషనర్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తూ అక్కడ జరుగుతున్న అక్రమ కట్టడాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులను గౌరవించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత కలిగిన అధికారి, తన విధుల్లో నిర్లక్ష్యం వహించడం


మిగతా 2లో

## కలెక్టర్ ఆదర్శ్ సురభి నాయకత్వంలో వనపర్తి జిల్లాలో విద్యా రంగానికి రాష్ట్రంలో గుర్తింపు

- పీఎం పోషణ్ పథకం అమలులో 95 మార్కులతో రాష్ట్రంలో ప్రథమ స్థానం
- విద్యాశాఖ పనితీరు సమీక్షలో వనపర్తికి ద్వితీయ స్థానం
- సీఎం సమక్షంలో జిల్లా కలెక్టర్‌కు అభినందనలు



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్:** జిల్లా అభివృద్ధికి దూరదృష్టి, పరిపాలనలో కట్టుదిట్టమైన అమలు ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయో వనపర్తి జిల్లా మరోసారి నిరూపించింది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నాయకత్వంలో విద్యా రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలు, పర్యవేక్షణ ఫలితంగా వనపర్తి జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం అమలు మరియు విద్యాశాఖ పనితీరు సూచికల్లో జిల్లాకు వచ్చిన ఈ విజయాలు, కలెక్టర్ ఆదర్శ్ సురభి సమర్థ నాయకత్వానికి



నిదర్శనంగా నిలిచాయి. వనపర్తి జిల్లా విద్యా రంగంలో మరోసారి తన సత్తా చాటుకుంది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నాయకత్వంలో విద్యా కార్యక్రమాల అమలులో వనపర్తి జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ విజయాలకు గుర్తింపుగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో జరిగిన కలెక్టర్ల సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. కేంద్ర ప్రభుత్వ పీఎం పోషన్ స్కీం (మధ్యాహ్న భోజన పథకం) అమలులో వనపర్తి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించింది.

మిగతా 2లో

## పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- పిహెచ్‌సి పరిశుభ్రతపై వైద్యులపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆగ్రహం



**తెలకపల్లి సూర్యన్యూస్:** శనివారం తెల్కపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న అపరిశుభ్రతను గమనించిన జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో తొలి థీమ్‌గా చేపట్టాల్సిన పరిశుభ్రత





కార్యక్రమాలు ఎందుకు నిర్వహించలేదని వైద్యులను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. ఒక రోజు ముందుగానే పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ అమలు చేయకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులు ఉదాసీనంగా ఉండొద్దని, 99 రోజుల తర్వాత పనిచేసిన వారికి ప్రశంసలు ఉంటాయని, పనిచేయని వారికి చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో పరిశుభ్రత కీలకమని పేర్కొన్నారు. అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన

మిగతా 2లో

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కెపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజం లేదని సమాజ అభివృద్ధి, సంపద సృష్టిలో మహిళల శ్రమ చాలా విలువైనదని అన్నారు. వ్యవసాయ కూలీలుగా స్కీము వర్కర్లుగా అసంఘటిత రంగ కార్మికులలోపెద్ద ఎత్తున మహిళలు ఉన్నారని వారికి శ్రమకు తగిన ఫలితం లేదని శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. మంత్రులుగా, కలెక్టర్లుగా, సైంటిస్టులుగా, డాక్టర్లుగా ఇంజనీర్లుగా అనేక రంగాలలో పురుషులకంటే ఎక్కువ ప్రతిభ ఘనపరిచినప్పటికీ సమాజంలో వారికి అడుగడుగునా అవమానాలు ఎదుర్కోవటం తప్పడం లేదన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల ఉపాధ్యక్షురాలు బాలమైసమ్మను అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీమాజీ అధ్యక్షురాలు గున్నమ్మ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి పద్మ, కోశాధికారి జయమ్మ, నాయకురాలు అరుణ, శివలీలా, కృష్ణవేణి ,నారాయణమ్మ, ఆశ యూనియన్ నాయకురాలు సుభద్ర తదితరులు ఉన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న జగద్గురు పీఠాధిపతులు





**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ఐదో శక్తి పీఠమైన శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను జద్గురు శుక్రాచార్య శ్రీశ్రీ విధుశేఖరు భారతి స్వామివారు శనివారం దర్శించుకున్నారు. ఆలయ అ ధి కా ం ి ల ు మ ర్యా ద పూ ర్వ క ం గా స్వాగతం తీర్థ ప్రసాదాలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానికఎమ్మెల్యే విజయుడు. అభివృద్ధికి సంబంధించిన విషయా లపై పీఠాధిపతులకు వినతి పత్రాన్ని అందజేశారు. స్వామివారు సానుకూలంగా స్పందించారు. ఆలయ అధికారి దీప్తి రెడ్డి. అర్చకులు ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే అభిమానులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

**ఆలయాలను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సతీమణి :** అష్టదశ శక్తిపీఠాలలో ఐదో శక్తి పీఠంగా శ్రీ జోగులాంబ అమ్మవారి వారిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సతీమణి సుధా దేవ్ వర్మ సందర్శించారు. శనివారం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయంలో రాష్ట్ర గవర్నర్ సతీమణికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు తదితర వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక వస్త్రాలంకరణతో పూలమాల శాలువలతో ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయం యొక్క విశిష్టత గూర్చి ఆలయ అర్చకులు ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు మండల స్థాయి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం : ఎంపీడీవో, లక్ష్మీనరసింహ



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్,** గ్రామాల కృషి చేద్దామని ఎంపీడీవో లక్ష్మీ నరసింహ అన్నారు శనివారం మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ లలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా స్కూల్స్,అంగన్వాడీ కేంద్రాల్లో, అన్ని పబ్లిక్ ఇన్స్టిట్యూషన్ లలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు గ్రామాలలోని యువకులు ప్రజాప్రతి నిధులు పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,గ్రామ స్థాయి అధికారులు,గ్రామ నాయకులు,ప్రజలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత : ఎంపీడీవో పరిణత

### - అంగన్వాడి ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమం



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో పరిణాత అన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు . అంగన్వాడీ కేంద్రాలను ఎంపీడీవో పరిణాతి సర్పంచ్ సూర్య గంగమ్మ రవి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల్లో పారిశుభ్రత కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత తోనే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చునని ఎంపీడీవో సూచించారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశు భ్రత విధిగా పాటించడంతోపాటు నిరక్షరాశులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అక్షరాస్యలపై ఉందని ప్రభుత్వ ఉద్యోగులు 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో విధిగా భాగస్వాములై ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉషన్న యాదవ్ వార్డు మెంబర్ విష్ణు పంచాయతీ కార్యదర్శి దిలీప్ కుమార్ రెడ్డి తదితరులను..

## శ్రీరంగాపూర్ మండలానికి నూతన తహసీల్దార్ వరలక్ష్మి బాధ్యతల స్వీకారం



**శ్రీరంగాపూర్ సూర్యన్యూస్:** శ్రీరంగాపూర్ మండల నూతన తహసీల్దార్గా ఆర్.వరలక్ష్మి శనివారం అధికారికంగాబాధ్యతలుస్వీకరించారు. ఇంతకుముందు ఈ మండలంలో పనిచేసిన ఎమ్మార్వో రాజు బదిలీపై మదనాపూర్ మండలానికి వెళ్లగా వీపనగండ్ల మండలంలో తహసీల్దార్గా పనిచేస్తున్న ఆర్.వరలక్ష్మి బదిలీపై ఎస్ఆర్పీకీ నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమైన ఆమె ప్రభుత్వ విధానాలను పారదర్శకంగా అమలు చేయడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలకు సత్వర సేవలు అందేలా కార్యాలయ వ్యవస్థను మరింత సమర్ధవంతంగా పనిచేయించే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. మండల అభివృద్ధి కోసం సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని అందరి సమన్వయంతో ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధించ వచ్చని చెప్పారు. మండల ప్రజల సంక్షేమం, అభివృద్ధి తన ప్రధాన బాధ్యతగా భావించి నిజాయితీగా సేవలు అందిస్తానని వరలక్ష్మి తెలిపారు.

## అక్రమ రేషన్ బియ్యం నిల్వలు బట్టబయలు నర్వ పోలీసుల దాడి, ఒకరిపై కేసు



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండలంలోని యంకి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పి.డి.ఎస్ (రేషన్) బియ్యాన్ని నర్వ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు నర్వ సబ్ ఇన్స్పెక్టర్ పబ్బతి రమేష్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు నర్వ ఎస్హెచ్ఓ ఆధ్వర్యంలో పోలీసులు యంకి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన ఎరుకలి శ్రీనివాసులు (41), తండ్రి మసన్న తన నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన 19 బస్తాల రేషన్ బియ్యాన్ని పోలీసులు గుర్తించారు. మొత్తం సుమారు 5.80 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.14,500గా అంచనా వేశారు. నిందితుడు చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి, అక్రమంగా నిల్వ ఉంచినట్లు విచారణలో తేలినట్లు పోలీసులు వెల్లడించారు. పంచాయతీదారుల సమక్షంలో పంచనామా నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నర్వ మండల ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఎ. నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు ఎస్ఐ పబ్బతి రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినా, తరలించినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## హైకోర్టు స్టే ఆర్డర్ను బేఖాతరు చేస్తున్న మున్సిపల్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ హైకోర్టు స్టే ఆర్డర్ను గౌరవించి, సదరు ఆస్తులలో వెలిసిన అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేశారు.ఒకవేళ కమిషనర్ తన వైఖరి మార్చుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ కోరతామని హెచ్చరించారు. అదేవిధంగా మున్సిపల్ డైరెక్టర్, కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, మానవ హక్కుల కమిషన్ దృష్టికి ఈ అక్రమాలను తీసుకువెళ్తామని ఆయన స్పష్టం చేశారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా రెవ. ఇ. ప్రసాద్ అన్నారు.

## పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను సందర్శించి వాటి పనితీరుపై సంబంధిత వైద్య, ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. సాయంత్రం మరోసారి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తానని, అప్పటివరకు పరిశుభ్రత కార్యక్రమాలను పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తాసిల్దార్ కే విజయ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ పట్టాభి ఎంపీడీవో శ్రీనివాసులు ఎంపీవో వెంకటయ్య తెలకపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్ మాజీసింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య వార్డు సభ్యులు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి జిల్లాలో విద్యా రంగానికి రాష్ట్రంలో గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకంలో మొత్తం 18 కాంపోనెంట్లకు 100 మార్కులు కేటాయించగా, వనపర్తి జిల్లా 95 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఎల్పీజీ గ్యాస్ సౌకర్యం కల్పించడంలో వనపర్తి జిల్లా పూర్తి స్థాయిలో విజయాన్ని సాధించింది. ఈ విభాగంలో పదికి పది మార్కులు సాధించడం విశేషం. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవతో ప్రతి పాఠశాలలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఏర్పాటు చేయించడం వల్ల మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగుపడింది. దీనివల్ల విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన భోజనం అందించడంలో పెద్ద ఎత్తున సహాయపడుతోంది. విద్యాశాఖ పనితీరు సూచికల్లో వనపర్తి జిల్లాకు ద్వితీయ స్థానం ద్వితీయ స్థానం విద్యాశాఖ పనితీరు సూచికల్లో కూడా వనపర్తి జిల్లా మంచి ప్రతిభ కనబరిచింది. జిల్లాల వారీగా జనవరి నెలకు సంబంధించిన సమీక్షలో వనపర్తి జిల్లా ద్వితీయ స్థానం సాధించింది. అపార్ జనరేషన్, ఆధార్ వెరిఫికేషన్, డీఈఓ విజిట్స్, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్, ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వంటి ఐదు అంశాలలో 50 మార్కులకు గాను 34.4 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మార్గదర్శకత్వంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, పథకాల సమర్థ అమలు, విద్యార్థుల హాజరు పెంపు వంటి చర్యలతో వనపర్తి జిల్లా విద్యా రంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోంది.

## మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబం ఉద్యోగ జీవితంలో ఒకరికి ఒకరు సహకరించుకుంటేనే మహిళలు విజయాన్ని సాధించగలరని అన్నారు.ప్రతి మహిళ తోటి మహిళకు సహకారం అందించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలందరికీ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా డి.ఎం.హెచ్.ఓ డి.ఆర్.డి.ఏ, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులకు ఆమె సూచించారు. మహబూబ్నగర్ మేయర్జి మమత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హెచ్.పి.వి టీకాను తీసుకొని గర్భాశయ క్యాన్సర్ను నివారించుకోవాలని సూచించారు.

# అచ్చంపేటలో రేషన్ బియ్యం ఇస్తలేరు

## - షాపుల మార్పిడికోసం తహసీల్దార్ బ్రేక్ ?
## - పండుగ పూట ప్రజా పంపిణీ బందేనా



**అచ్చంపేట, సూర్య టౌన్, న్యూస్:** పట్టణం లో ప్రభుత్వం నిరుపేదలకు అందించే రేషన్ బియ్యం ఇవ్వడం లేదని నిరుపేదలు వాపోతున్నారు. కొత్త సంవత్సరం ఉగాదికి రేషన్ బియ్యం పంపిణీ జరిగేనా అని అచ్చంపేటలో చర్చాంసనీయంగా మారింది. రేషన్ బియ్యం పంపిణీకి ఆలస్యం ఎందుకని రేషన్ డీలర్లను అడుగగా తహశీల్దార్ రేషన్ షాపులు కొన్ని వార్డులకు మార్చాలని చెప్పారని అప్పటివరకు రేషన్ పంపిణీ ఆపాలని చెప్పారన్నారు. వేరే కాలనీలలో షాపులు అద్దెకు దొరకడం లేదని ఒక వేళ షాపు కాలిగా ఉన్నా రేషన్ షాపుకు ఇవ్వమని చెపుతున్నారని డాలర్లు అంటున్నారు. ప్రతి నెల ప్రజలకు అందించే రేషన్ బియ్యం1వ తేదీ నుండి15 వరకు అందించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ ఈ నెల 7 తేదీ దాటిన ఇవ్వకపోవడంపై కొత్త సంవత్సరానికి రేషన్ బియ్యం ఇచ్చేది సందిగ్ధంలో ఉందని లబ్ధిదారులు మాట్లాడుతున్నారు. షాపుల మార్పిడి కోసం ప్రజలకు అందించే రేషన్ బియ్యాన్ని బందు చేయడం సరైనది కాదని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పునరాలోచన చేసి రేషన్ బియ్యం సరఫరా చేయాలని కోరుతున్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకై పాటుపడుదాం



**అచ్చంపేట, సూర్య టౌన్ న్యూస్:** బాల్య వివాహాల నిర్మూలనకై ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని కోనేరు సంస్థ నిర్వాహకులు అన్నారు. శనివారం అచ్చంపేట మండలంలోని నడింపల్లి గ్రామంలో కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని భారతదేశ అనే అంశంపై సంతకాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరై మాట్లాడారు. బాల్య వివాహాల దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా యువత, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బాల్య వివాహాలను నిర్మూలించేందుకు తమ మద్దతుగా సంతకాలు చేశారన్నారు. సమాజంలో బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం,అంతటి మల్లేష్, శారదమ్మ, ప్రసన్నలక్ష్మి, కోనేరు సంస్థ ప్రతినిధులు నిర్వాహకులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కొండ నాగుల డిగ్రీ కళాశాలలో పచ్చదనం-పరిశుభ్రత



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండలం కొండనాగుల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఫరంగి రవి ఆధ్వర్యంలో శనివారం పచ్చదనం పరిశుభ్రం కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో పచ్చదనం కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత తీసుకోవాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని రాజాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. డీఈవోగా ముబీన, ఎంఈఓ గా పూజిత, కాంప్లెక్స్ హెచ్ఎం గా మనోహర్, హెచ్ఎం గా హేమంత్ వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడేరు మండల విద్యాధికారి భాస్కర్ శర్మ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సిఆర్పి నాజ్యా నాయక్, రాజాపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**తెలకపల్లిసూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం తెల్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కిచెన్‌ను సందర్శించి కూరగాయలు తాజాగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే వంట సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెనూ ప్రకారం విద్యార్థులకు గుడ్లు అందజేయాలని సూచించారు. పాఠశాలలో వంట మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయడం గమనించిన కలెక్టర్, త్వరలోనే సిలిండర్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇకపై సిలిండర్లపైనే వంట చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పాఠశాల ఆవరణలో పీఎం శ్రీ నిధుల ద్వారా నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, అదనపు తరగతి గదులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. భవన నిర్మాణ నాణ్యత, ప్రహరీ, ప్రవేశ మార్గాలు, గదుల రూపకల్పన, పచ్చదనం, మూత్రశా లలు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఇదే సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న సోషల్ స్టడీ ప్రాక్టీస్ టెస్ట్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. రానున్న పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థికి మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట డిపిఓ శ్రీరాములు , తాసిల్దార్ కే విజయ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ పట్టాభి ఎంపీడీవో శ్రీనివాసులు ఎంపీవో వెంకటయ్యతెలకపల్లి సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు తదితరులు ఉన్నారు.

# మన్ననూరులో తేనెటీగల పెంపకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం విజయవంతమైనది

## - అమ్రాబాద్ వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి



**పదర. సూర్యన్యూస్:** అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామంలో నీ రైతు వేదిక వద్ద శనివారం నాడు తేనెటీగల పెంపకం పై రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశం విజయవంతమైనట్లు అమ్రాబాద్ వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేనెటీగల పెంపకం తక్కువ పెట్టుబడితో ప్రారంభించవచ్చు అని . తేనెటీగలు పంటలలో పరాగ సంపర్కాన్ని పెంచి దిగుబడులను మెరుగుపరుస్తాయని. తేనె. మైనం ఉత్పత్తుల ద్వారా. తేనెటీగల పెంపకం వల్ల రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని ఆయన సూచించారు. అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు తేనెటీగల పెంపకానికి అవసరమైన పరికరాలు. బి బాక్స్ ఏర్పాటు విధానం. తేనె సేకరణ పద్ధతులు. కాలనీ సంరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు తమకున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల వ్యవసాయ అధికారి. అమ్రాబాద్ వ్యవసాయ విస్తరణ అధికారులు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంట తెగుళ్ల నివారణకై అవగాహన కార్యక్రమం



**అచ్చంపేట, సూర్య టౌన్, న్యూస్:** రైతులు సాంగ్ చేసే పంట చేగుళ్ల నివారణకై సస్యరక్షణ చర్యలు చేపట్టే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవస్థాయ అధికారి కృష్ణయ్య తెలిపారు. శనివారం అచ్చంపేట మండలంలోని కిస్త్యా తండాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య, అధ్యక్షతనలో రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పంటలలో సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు తగు సూచనలు చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి, వేరుశెనగ, మొక్కజొన్న తదితర పంటలలో వచ్చే పురుగులు, తెగుళ్లను, నివారించేందుకు రైతులు సాంస్కృతిక పద్ధతులు యాంత్రిక పద్ధతులు జీవ నియంత్రణ పద్ధ తులు వంటి సమగ్ర సస్యరక్షణ చర్యలను పాటించాలని సూచించారు. అలాగే గ్రీన్ మాన్యూరింగ్ వాడటం ద్వారా నేల సారా న్ని పెంచి పంట ఆరోగ్యాన్ని మెరుగుపర చుకోవచ్చని తెలిపారు. అవసరమైనప్పుడు మాత్రమే శాస్త్రీయ పద్ధతిలో పురుగుమం దులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరేష్, మండల వ్యవసాయ అధికారి బాల్మూర్ పాల్గొని రైతులకు పంటల సంరక్షణ, పురుగు-తెగుళ్ల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు ప్రియాంక, రవితేజ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



**నాగర్ కర్నూల్, రూరల్, సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వేసవి కాలంలో రక్త కొరత ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ ఆకుతోట సాయిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని, ఒకరి రక్తదానం మరో వ్యక్తి ప్రాణాన్ని కాపాడే అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. వేసవి కాలంలో రక్త నిల్వలు తగ్గిపోతాయని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్‌వైస్ చైర్మన్ రాధాకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్, ట్రెజరర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్‌రన్నర్స్ కమ్యూనిటీ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామ ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు నిర్వహించిన స్వయం పాలన దినోత్సవంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని విద్యార్థులను అభినందించారు, విద్యార్థులకు నూతన సైకిళ్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు విద్య సులభంగా అందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇప్పలపల్లి గ్రామంలో ప్రజా పాలన




**పదర. సూర్యన్యూస్:** పదర మండలపరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో శనివారం నాడు గ్రామ సర్పంచి రాత్లావత్ గేమ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా రెండవ రోజు పాఠశాల వద్ద. అంగన్వాడి కేంద్రాల వద్ద గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గేమ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో. అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య పెంచి నాణ్యమైన విద్య. నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సర్పంచ్ గేమ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగి సాలమ్మ. పంచాయతీ కార్యదర్శి గోపి. సామాజిక కార్యకర్త రామావత్ సేవ. వార్డు సభ్యులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

### - మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల, ఆనంద్ కుమార్



**కల్వకుర్తి సూర్య న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల, ఆనంద్ కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని పదవ వార్డులో వార్డు కౌన్సిలర్ షేక్ ఎజాస్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి గడపకు అందేటట్లు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాన్ వాజ్ ఖాన్, కౌన్సిలర్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు చిగుళ్లపల్లి సతీష్ కుమార్, సర్పంచులు రమేష్ నాయక్, యువ నాయకులు రవి గౌడ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, వార్డు ఆఫీసర్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## మండలంలోని వార్డ్ సభ్యులకు ట్రైనింగ్

**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండలము లోని అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ట్రైనింగ్ 09-03-2026 నుండి 13-03-2026 వరకు రాజోలి మండల కేంద్రంలో నీ రైతు వేదిక నందు టీ ఓ టీ ఎస్ ద్వారా క్లాసెస్ నిర్వహించబడతాయి . ట్రైనింగ్ టైం 9:00గూహీ శీ 5:00గ్రావీ. ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ హయంలో గ్రామాలలో అంతర్గత రోడ్లకు మహర్దశ

### - లింగాలలో సిసి రోడ్ల ఏర్పాటుకు 20 లక్షలు మంజూరు

### - సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య



**లింగాల, సూర్యన్యూస్:** గ్రామాలలో, పట్టణాలలో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్టడం కడుతున్నదని కాంగ్రెస్ హయాం లోనే గ్రామాల అంతర్గత రోడ్లకు మహర్దశ వచ్చిందని లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన లింగాలలోని ఎంతో ప్రశస్థి గల పురాతన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ముందు గల రోడ్డుకు మంజూరైన 5 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నల్లమల వాసి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ నేతృత్వంలో అచ్చంపేట నియోజకవర్గ ప్రతి గ్రామం సర్వతోఖాభివృద్ధి చెందుతూ పల్లెలు ప్రగతి పథంలో సాగుతున్నాయని అన్నారు. అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ సమర్థవంతమైన పాలనలో రాష్ట్రం పురోభివృద్ధి చెందుతు న్నదని అన్నారు. మెరుగైన రవాణా సౌకర్యాన్ని మారుమూల గ్రామాలు, తండాలలో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో మేజర్ గ్రామపంచాయతీ అయిన లింగాలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద లింగాలకు 20 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. అందులో ఐదు లక్షలతో రామాలయం ముందు రోడ్డు సిసి ప్రారంభించినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఒకటవ, మూడవ, ఆరవ వార్డులలో ఐదేసి లక్షల చొప్పున సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రజా పాలనలో 99రోజుల ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, వార్డు సభ్యులు గుత్తి వెంకటయ్య, నేనావత్ వెంకట్, మల్లి సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

### - మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం స్థానిక మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరికీ ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తోందని, విద్యార్థులు సెల్ ఫోన్ల వ్యామోహంలో పడకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సావిత్రి బాయి పూలే, ఫాతిమా షేక్ వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు మబ్బు రామరాజు, ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, సర్పంచ్ రమేష్ నాయక్, నాయకులు రవి గౌడ్, ఇంజమూరి కరణ్, బాల్ జంగయ్య, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం, మహేష్, శివ తదితరులు ఉన్నారు.

## వీపనగండ్ల తాసిల్దార్‌గా జి.శివకుమార్



**వీపనగండ్ల సూర్యన్యూస్:** వీపనగండ్ల మండల తాసిల్దారుగా, జి.శివకుమార్ (నయాబ్ తాసిల్దార్), శనివారం తన పూర్తి స్థాయి బాధ్యతలను చేపట్టారు. ప్రస్తుత తాసిల్దార్ వరలక్ష్మి, శ్రీరంగాపూర్ మండల తాసిల్దార్ గా బదిలీపై వెళ్లారు. జి శివకుమార్ గతంలో కొత్తకోట మండలం తాసిల్దార్ కార్యాలయంలో నయాబ్ తాసిల్దారిగా,పని చేశారు. అనంతరం కొంత కాలం క్రితం వీపనగండ్ల మండలానికి డిప్యూటేషన్ పై నయాబ్ తాసిల్దార్ గా వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. రెవెన్యూ వ్యవహారాల్లో అనుభవం సంపాదించిన శివకుమార్ కు తాసిల్దార్ బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాలు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివకుమార్ మాట్లాడుతూ, మండలంలో రెవెన్యూ పరిపాలన పారదర్శకంగా నిర్వర్తించడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు సంబంధించిన భూమి ఆదాయ,ధ్రువ పత్రాల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా అర్హతలైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు సిబ్బందితో సమావేశం చేసుకుంటూ, పనిచేస్తానని తెలియజేశారు. వీపనగండ్ల తాసిల్దార్, కార్యాలయంలో సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు కూడా కొత్త తాసిల్దార్ జి శివకుమార్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, మండల అభివృద్ధికి కృష చేయాలని కోరడమైనది.

## చిన్నదగడ గ్రామ రైతు వేదికలో వార్డు మెంబర్ల ట్రైనింగ్ కార్యక్రమం పూర్తి

### - మండల ఎంపీడీవో సువర్ణ ఆదర్శ్ గౌడ్

### - మండల ఎంపీవో రామస్వామి





**చిన్నంబావి, సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతనంగా గెలుపొందిన వార్డు మెంబర్లకు ప్రభుత్వ ఆదేశానుసారం ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సుర్ణ ఆదర్శ గౌడ్, మండల పంచాయతీ అధికారి రామస్వామి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండలం లోని కొన్ని గ్రామాలను మొదటి విడత, కొన్ని గ్రామాలను రెండో విడతగా, ఎంపిక చేయడం జరిగింది. మొదటి విడత 8 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 78 మంది వార్డు సభ్యులకు చిన్నదగడ గ్రామ రైతువేదికలో వార్డుమెంబర్లకు ఐదు రోజులపాటు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు విజయవంతంగా ముగిసింది. అలాగే రెండో విడత 9వ తారీకు నుంచి 13వ తారీకు వరకు రెండో విడత 9 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 78 మంది వార్డు మెంబర్లకు పెదమారుర్ గ్రామ రైతు వేదిక నందు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడును. కావున 9 గ్రామాల వార్డు మెంబర్లు ఇట్టి ట్రైనింగ్ కార్యక్రమం సద్వినియోగం చేసుకొనగలరు అని తెలియజేస్తున్నాము. ఈ గ్రామ పంచాయతీలు లక్ష్మీపల్లి, చిన్నంబావి, పెదమారుర్, కొప్పునూరు, చిన్నమారుర్, వెల్టూరు, అయ్యవారిపల్లి, కాలూరు, చెల్లెపాడు, ఈ తొమ్మిది గ్రామాల వార్డు మెంబర్లకు సోమవారం నుండి ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడును. అందరు వార్డు సభ్యులు విచ్చేసి ఇట్టి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోగలరని ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, మండల పంచాయతీ అధికారి రామస్వామి కోరడమైనది.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

- ప్రభుత్వ పథకాలను వివరించడమే లక్ష్యం
- 99రోజుల యాక్షన్ ప్లాన్‌కు ప్రత్యేక లోగో
- డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట సూర్యన్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వం మూడో సారి ప్రజల్లోకి వెళుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు, ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు గ్రామ సభల నిర్వహణకు మరోమారు సిద్ధమవుతోందని, టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట చేపటనున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శనివారం అచ్చంపేట పట్టణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్ గౌడు శంకర్. ఆకుల లావణ్య వెంకటేష్. నిర్మల బాలరాజు. కో-ఆప్షన్ ప్షన్ మెంబర్లు, మున్సిపాలిటీ అధికారులు, నాయకులు, కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## బాకారం గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి

### - అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ విష్ణు



**లింగాల, సూర్యన్యూస్:** మండలపరిధిలోని బాకారం గ్రామాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ విష్ణు తెలిపారు. శనివారం బాకారం గ్రామంలోని ఆరోవార్డులో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నానని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో దశల వారీగా పరిష్కరించడానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు పారిశుధ్య సదుపాయాలు మెరుగుపచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాక కాలనీలో మురుగునీటి సమస్య తగ్గి ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ పల్లెలు, పట్టణాల రూపురేఖలను మార్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక నల్లమల్ల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక విప్లవాత్మకమైన కార్యక్రమమని ప్రభుత్వ మార్గ నిర్దేశకాలను పాటిస్తూ 99 రోజుల కార్యాచరణను అధికారుల సమన్వయంతో గ్రామంలో పటిష్టంగా అమలు చేస్తూ అభివృద్ధి పట్టం కడతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక



**మాగనూర్ సూర్య న్యూస్ :** ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికా 99 రోజుల ప్రగతి ప్రణాళికా లో భాగంగా శనివారం మండలంలోని నేరడగం గ్రామంలో మార్నింగ్ వాక్ పురవిధుల గుండా పరిశుద్ధ పనులు ,గ్రామ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రం ప్రాంగణంలో పరిసరాలను, పరిశుభ్రంగా చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దాసరి వెంకటమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రతను పాటిస్తు ఇంటి చూట్టుపక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా అనాగోగ్య సమస్యలను అరికట్టవచ్చు అన్నారు. కాబట్టి పారిశుధ్య రహిత గ్రామంగా మన గ్రామాని మార్చవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఽ వార్డ్ సభ్యులు,ఎంపిడబ్లు వర్కర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శానాయిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనంకు భూమి పూజ

**రేవల్లి సూర్యన్యూస్:** శానాయిపల్లి గ్రామంలో శనివారం నూతనంగా మహిళా సంఘం భవనం నిర్మించడానికి గ్రామ సర్పంచ్ మేకల కృష్ణ ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో మహిళల అభివృద్ధి కి ప్రభుత్వం అన్నీ విధాలా సహాకారాలు అందిస్తున్నాయని, అందులో భాగంగా మహిళా సంఘలా సమావేశం,ఇతర కార్యక్రమలు చేసుకోవడానికి ఎన్ ఆర్ ఇ జి ఎస్ పథకం మంజూరైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ మండ్ల రాధా, ఆంజనేయులు వార్డు సభ్యులు ఎత్తపు మదు, దేవరపాగ రాజు, ఎత్తపు మనీషా,మండ్ల రజిత,ఎత్తపు బక్కయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు సిరిమల్లేష్, డి ప్రతాప్ రెడ్డి, డి రాము, అంగన్వాడీ టీచర్ ఎత్తపు శాంతమ్మ, ఆయా ఈశ్వరమ్మ, మాజీ డిప్యూటీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, రేవల్లి మాజీ డిప్యూటీ సర్పంచ్ పండుగా రవీందర్ రెడ్డి, మహిళా సంఘాల లీడర్లు మరియు సభ్యులు, ఇ వి ఓ నాగమణి , స్వప్న, స్వరూప, పావని, తిరుపతమ్మ, జ్యోతి, దేవమ్మ,పాల్గొన్నారు. ఈ సమావేశంలో



ఆర్.డీ.వో నవీన్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి., అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సృష్టికి మూలమని,మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. ఈ సందర్భంగా కళాజాత బృందం పాటలు పాడారు, చిన్నారులు సాంస్కృతిక నృత్యాలు చేశారు, మహిళలు క్యాట్‌వాక్, క్విజ్ పోటీలు, బెలూన్ గేమ్స్ వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలను సన్మానించారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - జోగులాంబ గద్వాల జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరిందని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జోగులాంబ గద్వాల జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్ అన్నారు. శనివారం అల్లంపూర్ నియోజకవర్గంలోని మనపాడు మండల పరిధిలోని ఏ బూడిదిపాడు గ్రామానికి చెందిన లబ్ధిదారుడికి సరోజ ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా గ్రంధాలయం చైర్మన్‌నీలి శ్రీనివాసులు హాజరయ్యారు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అలంపూర్ నియోజకవర్గంలోని ప్రతిపేదవానికి ఇల్లుఉండాలనితో ప్రభుత్వం ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేయడం వల్ల ఇల్లు కట్టుకోవడానికి సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరుతో ప్రజలను మోసం చేశారని వారి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో నిజమైన పేదలకు లబ్ధి జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహప్రవేశ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ ఘనంగా పూలమాల శాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ జగ న్మోహన్ నాయుడు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్దిలేటి మహిళా అధ్యక్షురాలు నాగ శ్రీరని. మాజీ జడ్పిటిసి రామానాయుడు కలుకుంట్ల తులసి రెడ్డి. లచ్చ గౌడ్. కృష్ణారెడ్డి రమేష్ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీలంక క్రికెట్‌టూర్‌కు ఎంపికైన క్రీడాకారుడు అరుణ్ కుమార్‌ని అభినందించిన ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్ :** శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల పట్టణానికి చెందిన క్రీడాకారుడు అరుణ్ కుమార్ తండ్రి తెలుగు లక్ష్మన్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో మార్చి 15న శ్రీలంక వేదికగా జరిగే క్రికెట్ సీరీస్ సెలక్షన్ కు ఎంపిక అయినా సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభినందన తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల ప్రాంతానికి చెందిన క్రికెట్ క్రీడాకారులు శ్రీలంక కు ఎంపిక కావడం చాలా సంతోషంగా అని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు చిన్నవయసులో నుంచి చదువుతోపాటు క్రీడారంగంలో కూడా ప్రతి ఒక్కరూ నైపుణ్యత పొంది ఉండాలి. క్రీడారంగంలో నైపుణ్యత ఉండడంవల్ల మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటాయి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చిట్టచివరి ప్రాంతమైన గద్వాల ప్రాంతానికి చెందిన క్రీడాకారుడు తెలుగు అరుణ్ కుమార్ ఎంపిక కావడంతో ప్రతి ఒక్కరు విద్యార్థి క్రీడాకారులు ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో క్రికెట్, కబడ్డీ, ఫుట్బాల్ వాలీబాల్, వివిధ క్రీడలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి క్రీడలలో ఎంపిక కావాలి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక్క క్రీడాకారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ శరత్, ట్రెజరర్ పట్వారీ వెంకటేష్ , క్రికెట్ కోచ్ శ్రీను, క్రికెట్ సీనియర్ ప్రదీప్ సాగర్ నాయకులు విజయ్, షాషా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దోపిడీ దారులనుండి భూగర్భ జలాలను కాపాడండి



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇసుక గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ పక్కనే ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మరియు తెలంగాణ రాష్ట్రం మధ్యలో ఉన్నటువంటి తుంగభద్ర నదిలో నీటిలోని ఇసుకను పక్క రాష్ట్రానికి చెందినటువంటి స్టీమర్ల ద్వారా నది నీటి లోపల ఇసుకను తోడి లారీల ద్వారా ఇసుకలో చేరవేస్తున్నారు. పక్కనే ఉన్న రాజోలికి చెందినటువంటి ఇసుకను కూడా దొంగతనంగా స్టీమర్ల ద్వారా చేరవేస్తున్నారు. ప్రక్క రాష్ట్రం వాళ్లు స్టీమర్ల ద్వారా నీళ్లలోపల ఇసుకను తోడితీసుకు వెళుతుంటే దగ్గరనే ఉన్నటువంటి రాజోలి సరిహద్దులోకి నీటి లోపలికి వెళ్లి ఇసుకను కూడా అనగా మన వాటాకు దక్కవలసిన ఇసుకను పక్క రాష్ట్ర వాళ్ళు అక్రమంగా దొంగతనంగా తరలిస్తున్నారు. మనకు దక్కవలసిన ఇసుకను వాళ్లే తీసుకెళు న్నారు. నది ఎండిపోయి నీటి జలాలు అడుగంటిపోవుచున్నాయి తక్షణమే అధికారులు ఇట్టి విషయాన్ని మన నది తీర ప్రాంతంలోని ఇసుకను తరలిస్తున్నటువంటి స్టీమర్లను అడ్డుకొని తగు చర్య తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులుతుమ్మలపల్లె మహేశ్వర్ రెడ్డి గిడ్డన్న పెద్దింటి నాగరాజు ఏసేపు పాల్గొన్నారు. అనంతరం తహసిల్దార్ రామ్మోహన్ గారికి వినతి పత్రం ఇచ్చారు.

## పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి... లబ్ధిదారులకు అవగాహన సదస్సు



**వనపర్తి, సూర్యన్యూస్:** వనపర్తి పట్టణంలోని మీా బ్యాంక్వెట్ హాల్ లో శనివారం పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎస్ఎంఈడిఎఫ్వో హైదరాబాద్ మరియు జిల్లా ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ డి సీ) వనపర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.అధికారులు లబ్ధిదారులకు పీఎం విశ్వకర్మ పథకం గురించి వివరంగా తెలియజేసి, వారికి ఉన్న పలు సందేహాలను నివృత్తి చేశారు. అలాగే ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, రుణ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. విశ్వకర్మ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ లబ్ధిదారులు తమకు ఎదురయ్యే సమస్యలు లేదా అప్లికేషన్లోని లోపాలను సరిచేసుకోవడానికి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ను సంప్రదిస్తే సహాయం అందిస్తామని తెలిపారు. విశ్వకర్మ స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకం ద్వారా ఎక్కువ మంది లబ్ధి పొందాలని, సంప్రదాయ వృత్తుల్లో ఉన్న వారు ఈ పథకం ద్వారా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన సదస్సులో పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జ్యోతి, డీపీఎం నాగమల్లిక, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్, బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ పాండురంగం, డి ఆర్ డి ఏ సూపరింటెండెంట్ ప్రభాకర్, పరిశ్రమల శాఖ ఖ్రూ నాగేష్, మీావీజు ఐఖీూ అసిస్టెంట్ డైరెక్టర్ గురుస్వామి, ఈడీసీ మేనేజర్ శ్రీకాంత్, అసిస్టెంట్ మేనేజర్ హైమావతి పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి: మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు



**ఐజ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో భానుడి భగభగలు మొదలైన నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు కోరారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్నందున డీహైడ్రేషన్ బారిన పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల నీరు తీసుకోవాలని, దాహం వేయకపోయినా మధ్యమధ్యలో నీరు, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు లేదా వంటి పానీయాలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండే ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు వృద్ధులు ఎండలో తిరగకుండా జాగ్రత్త వహించాలని కోరారు. శారీరక శ్రమను వీలైనంత వరకు తగ్గించుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరికైనా తీవ్రమైన దాహం, తలనొప్పి, వాంతులు, కళ్లు తిరగడం లేదా విపరీతమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్య సహాయం పొందాలని మాల నర్సింహులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సేవా కార్యక్రమాలతోనే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం: ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామసుబ్బయ్య

**- కిష్టాపురంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక సేవా శిబిరం ప్రారంభం**




**ఐజ సూర్య న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శాంతినగర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో కిష్టాపురం గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక సేవా శిబిరం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామసుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారిలో వ్యక్తిత్వ వికాసంతో పాటు సామాజిక బాధ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సేవానిరతి కలిగిన విద్యార్థులు దేశానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపురం గ్రామ సర్పంచ్ జయమ్మ నరేష్, ఉప సర్పంచ్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. రాఘవేంద్ర, అధ్యాపకులు డాక్టర్ ఎస్. ఏడుకొండలు, బసన్న, ప్రదీప్, ప్రసాద్ మరియు గ్రామస్తులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబోయ్ దొంగలు

- వరుస క్రమంగ దొంగతనాలు
- పట్టుకోల్పోతున్న పోలీసులు
- ఇంటికి తాళం వేస్తే బద్రం లేనట్లే
- గస్తీకాసిన పలితం లేదంటున్న ప్రజలు





**మహబూబ్నగర్,(జడ్చర్ల) సూర్య ప్రతినిధి:** జడ్చర్ల దొంగల బెడద తీవ్రమైంది.నిత్యం ఏదో ఒకచోట దొంగలు చోరీలకు పాల్పడుతూ పోలీసు లకు సవాల్ విసురుతున్నారు.ఇంటికి తాళం వేస్తే చాటు ఇళ్లు గుల్లైనట్లేనని బాధిత కుటుంబాలు లబోదిబోమంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఇంటి యాజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవ డం లేదన్న విమర్శలు పోలీసుల వైపునుండి వినిపిస్తున్నాయి. ఈక్రమంలోనే జడ్చర్ల పట్టణం దొంగలకు అడ్డాగ మారింది.ఇటీవలనే మల్లీబోయిన్పల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఘటన మరువక మందే,రెండు రోజుల క్రితం జడ్చర్ల పట్టణంలోని కిష్టారెడ్డి కాలనీలో చైన్ స్నాచింగ్ దొంగతనాలు జరిగాయి.ఇది చేదించి కాస్త ఊపిరిపీల్చుకున్న పోలీసులకు ,తాజాగ శనివారం ఉదయం వెలుగు చూసిన మరో దొంగతనం పోలీసుల పనితీరుకు గొడ్డలిపెట్టుగ మారిందని అంటున్నారు.ఈక్రమంలోనే జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పోలీసులకు సవాల్గ మారిన దొంగల బెడద ఆందోళనకరంగ మారింది. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న జడ్చర్ల పట్టణం నేషనల్ హైవే 44,167 కు ప్రధాన కూడలిగ ఉంది.దీనిపై దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు,ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. బీహార్, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడుకు చెందిన అనేక మంది కార్మికులు,కూలీలు కూడ జడ్చర్ల పట్టణం అడ్డాగ చేసుకుని జీవనం సాగించడం పరిపాటిగ మారింది. ఎప్పుడు ,ఎవ్వరు ఎకకకడ వచ్చి పో తుంటారో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. దీంతో పట్టణంలో జనాల రద్దీ తారాస్థాయికి చేరింది. వాహనాల రద్దీకూడ పెరిగి, అడ్రస్లేని వ్యక్తుల కదలికలు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల పట్టణంలో అపరిచిత వ్యక్తుల కదలికలు అందోళన కరంగ మారినట్లు పలువురు అభిప్రాయ పడుతున్నారు. రూరల్ పోలీసు స్టేషన్ అవసరం ! 1.జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్ టౌన్తో పాటు మండల పరిధిలోని గ్రామాలకు సంభందించిన శాంతి భద్రతలు పర్యవేక్షించాల్సి వస్తుంది.అవసరమైన మేరకు సిబ్బంది లేకపోవడం సమస్యల పరి ష్కారానికి విఘాతం కలిగిస్తుంది. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగ జడ్చర్ల పట్టణంలో రూర ల్ పోలీస్ స్టేషన్తో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గతంలోనే పోలీసు ఉన్నతా ధికారులు ప్రభుత్వానికి ప్రతిపాధించారు. కానీ పాలకుల నిర్లక్షం వల్ల కార్యరూపం దాల్చలేదు. ఇదే విశయమై నాయకులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి లక్ష్మారెడ్డి సైతం రూరల్ పోలీస్ స్టేషన్ ప్రతిపాధనకు మోక్షం లభించిందని అప్ప ట్లో ప్రకటించిన పలితం శూన్యం అయ్యింది. తాజాగ ఎమ్మెల్యే అనిరుద్రెడ్డి సైతం జడ్చర్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దలు సానుకూలంగ ఉన్నారని చెప్పి ఏడాది గడచిన అమలుకు నోచకపోవడం రాజకీయ విమర్శలకు గురిచేస్తుంది. ఇప్పటికైన పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టి జడ్చర్లకు రూరల్ పోలీస్ స్టేషన్తో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసే విధంగ చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

# పెండింగ్లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించాలి



**మహబూబ్నగర్, సూర్యప్రతినిధి:** జిల్లాలో పెండింగ్లో ఉన్న రెవెన్యూ సంబంధిత ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్హాల్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తహసీల్దార్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు,లు, భూభారతి, భూ సర్వేలు, భూ ఆక్రమణలు, అసైన్డ్ భూములు, జాతీయ రహదారి విస్తరణ కోసం భూ స్వాధీనం, ప్రభుత్వ సంస్థలకు భూముల కేటాయింపు వంటి అంశాలకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఏ తహసీల్దారు వద్ద కూడా 60 రోజులకు పైగా ఫైళ్లు పెండింగ్లో ఉండకూడదని, ప్రస్తుతం ఉన్న పెండింగ్ ఫైళ్లను వచ్చే ఒక వారంలోపు క్లియర్ చేయాలని ఆమె ఆదేశించారు. అలాగే జాతీయ కుటుంబ లాభ పథకం కింద పరిహారం అందించేందుకు అర్హులైన కుటుంబాల నుంచి ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్లను కోరారు. మహబూబ్నగర్ జిల్లాలో ఈ పథకం కింద ప్రతిపాదనలు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా బీపీఎల్ కుటుంబంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఒకసారి ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. ఒంటరి మహిళలు, విధవుల పెన్షన్ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన వారికి త్వరగా పెన్షన్లు మంజూరు చేయాలని కూడా సూచించారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కింద జరుగుతున్న ఎలక్టోరల్ మ్యాపింగ్ , ప్రోజెనీ మ్యాపింగ్ పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్లకు ఆదేశించారు. ప్రతి మండలంలో కనీసం 80 శాతం లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. దీనికి సంబంధించి బీఎల్ఓ సూపర్వైజర్లు , బూత్ లెవల్ ఆఫీసర్లతో తరచుగా సమావేశాలు నిర్వహించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని తహసీల్దార్లు , ఇతర తహసీల్దార్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్బీ హరి ప్రియాను సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు పురుషుల సహకారం కూడా అవసరమని అన్నారు. మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు కల్పిస్తే వారు తమ తమ రంగాల్లో ఖచ్చితంగా రాణిస్తారని ఆమె పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి : ఎంపీడీవో చంద్రశేఖర్

**- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి - మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్**



**లింగాల, సూర్య న్యూస్:** విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సురాపూర్ మగ్దుంపూర్ గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ బషీర్ అహ్మద్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.వారు పాఠశాలలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్కార్ బడుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ పరంగా కృషి చేస్తామని అన్నారు.విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎంఈఓ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ బాధ్యతలను విస్మరించకుండా ఉపాధ్యాయులు పనిచేస్తూ సమయపాలన పాటించాలని సూచించారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ ప్రకారం విద్యా బోధన చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు సంబంధించిన అన్ని రికార్డులను పద్ధతి ప్రకారంగా అమలు పరచాలన్నారు. ఎఫ్ఎల్ఎస్ బోధనపై మూడవ తరగతి విద్యార్థులకు ప్రత్యక్ష శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదేవిధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు, వంట ఏజెన్సీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**కోడేరు, సూర్యన్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రణాళికా ప్రకారం శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహ్మలు సిబ్బందితో సమావేశం నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక అంశాలను చర్చించి కళాశాలలోని పిచ్చి మొక్కలు, గడ్డి, తొలగించారు. చెట్లకు పాదులను అమర్చి శ్రమదానం చేశారు. కళాశాలలో బీరువాలలో , కళాశాల రాక్స్ లో అనవసర చెత్త పేపర్లు ఉంచరాదని కళాశాల శుభ్రత కు ఎంతో ప్రాముఖ్యత నివ్వాలని ప్రభుత్వ ఆదేశాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ నిర్దేశించిన ప్రణాళికా ప్రకారం సిబ్బంది వాటి అమలుకు కృషి చేయాలని ప్రిన్సిపాల్ బగవేణి నరసింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతమ్మ, ప్రవీణ్ కుమార్, షేక్ నాగుల్ మీరా, వెంకన్న, రవి నాయక్, రఫిక్ పాషా, బొజ్జ్యా నాయక్, రాముడు కళాశాల జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, అటెండర్ శైలజ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## నిరుపేదలకు సొంతింటి కళ సాకారమయ్యే - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట, సూర్య టౌన్, న్యూస్:** నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారమయ్యిందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం అచ్చంపేట మండలంలోని అంకిరోనిపల్లి గ్రామంలో శాంతి సేవ్య లు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని వారు సూచించారు. లబ్ధిదారురులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. గ్రామంలో మరో 14 ఇల్లు నిర్మాణం జరుగుతున్న వాటిని పరిశీలించారు .కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రామనాథం, మల్లేష్, బుచ్చి రాములు, గ్రామస్తులు లాస్య నాయక్ గోపి గోపాల్ జైపాల్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరయ్య గ్లోబల్ స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



**కోడేరు, సూర్యన్యూస్:** మండలపరిధిలోని తీగలపల్లి గ్రామం లో ఈశ్వరయ్య గ్లోబల్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్లు గ్లోబల్ స్కూల్స్ చైర్మన్ కొయ్యల శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా టీ. వైష్ణవి, డీఈవోగా సతీష్, ఎంఈఓగా పిహర్షవర్ధన్, ప్రధానోపాధ్యాయులుగా ప్రవీణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే లక్ష్మి, ఉపాధ్యాయులు భారతి, రాజేశ్వరి ,అనూష ,శిరీష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల నూతన తహసిల్దార్ ను సన్మానించిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ



వీపనగండ్ల మండల నూతన తహసీల్దార్ శివ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి ,కల్వరాల గ్రామ ఉప సర్పంచ్ తడకల రంగమ్మ వెంకటయ్య ,వీపనగండ్ల గ్రామ ఉప సర్పంచ్ మధుగని బాలపీరు ,కల్వరాల గ్రామ 6 వ వార్డ్ మెంబెర్ పోచమోని ఆంజనేయులు , వీపనగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నక్క విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**కోయిల్ కొండా సూర్య న్యూస్:** ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల కేంద్రమైన కోయిల్ కొండ లో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, తాహశీల్దార్ రాజా గణేష్,సర్పంచ్ సుజాత ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, ఉప సర్పంచ్ తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, రవి నాయక్, రామస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట మండలపరిధిలోని లింగోటం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం ప్రిన్సిపాల్ జ్యోతి సుశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జయప్రకాష్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా నాయకత్వపు లక్షణాలు, బాధ్యత,విద్యార్థుల లో పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు పలువురుని ఆకట్టుకుంది.

## వైద్యశిబిరం విజయవంతం.



**ఇటిక్యాల సూర్య న్యూస్:** ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్పెషలిస్ట్ వైద్యులచే ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారుగా 184 మంది రోగులు వివిధ గ్రామాల నుంచి చికిత్స కొరకు వచ్చారు. ఇందులో సుమారుగా 40 మంది బీపీ, మరియు షుగర్ వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సర్పంచ్ జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ నాగన్న, మెడికల్ ఆఫీసర్ రాధిక, ఆయుష్ వైద్య అధికారిని మోబినా తబస్సు, ఎం ఎన్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించిన లోకుర్తి సర్పంచ్ : జోగి రాజు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం గ్రామంలోని పల్లె దవాఖాన ,అంగన్వాడి కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగిరాజు, సెక్రటరీ స్వరూప ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు, జిపి కార్మికులు, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలి సామాజిక సేవ కార్యకర్త నర్సింహ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాసంగి రైతు భరోసా డబ్బులు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా బిజ్వార్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశారు.పక్షం రోజులలో యాసంగి సీజన్ ముగింపు దశకు చేరుకున్న రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం శోచనీయం అని అన్నారు.మున్సిపల్ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే రైతుల ఖాతాలలో రైతు భరోసా జమ చేస్తాం అని చెప్పి ఎందుకు జమ చేయలేదో సంబంధిత అధికారులు,తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్బీఐ దగ్గర తెచ్చిన 9000 వేల కోట్లు ఎవరి ఖాతాలో వేశారో చెప్పాలని అన్నారు.రైతులు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు కావున రైతు భరోసా డబ్బులు ఇస్తే కొంత ఆసరా ఉండేది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్న నర్సింహా,ఉప్పు వెంకటేష్, తాయప్ప, వి. కిష్టప్ప పాల్గొన్నారు.

## మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మాగనూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన యువ రైతు బచ్చి దేవప్ప తన వ్యవసాయ పొలం దగ్గర ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురై మరణించాడంతో దేవప్ప కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం నారాయణపేట జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ , జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.దేవప్ప అతి నిరుపేద రైతు రెక్కడితే కానీ పూట గడవని పరిస్థితి కాబట్టి ,ఆయన పిల్లలకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ఉచిత విద్యా అందించాలన్నారు. మృతుని కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ గా మధుప్రియ, డీఈఓ గా భవాని, ఎంఈఓగా అక్షర, హెచ్ఎంగా గౌతమి, ఉపాధ్యాయులుగా మరి కొందరు విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులు వివిధహోదాల్లో బాధ్యతలు చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహారించిన విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవంతో కూడుకున్నదని సమాజ మార్పుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. బాగా చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించడానికి కృషిచేస్తామనిఅన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్మద మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, అలివేలు, నాగమణి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల పాలన ప్రగతిలో వార్డులలో పారిశుధ్య డ్రైవ్ మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, పేట మునిసిపాలిటీలోని 3 తో పాటు 4 వార్డులలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టారు, ఈ డ్రైవ్‌లో మురుగు నీటిని తొలగించందం, రోడ్డు పక్కన ఉన్న పొదలు తొలగింపు, కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన చైర్‌పర్సన్ కొండా శ్వేత గారు, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ, వైస్ చైర్‌పర్సన్ మంజుల గారి, కౌన్సిలర్లు, నర్సయ్య గారు, కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## గుండు మాల కేంద్రంలో వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం



**గుండుమాలు సూర్య న్యూస్ :** మండల కేంద్రం రైతు వేదికలో వార్డు సభ్యులు ఉపసర్పంచ్ కు నిర్వహి ంచిన శనివారం శిక్షణ తరగతులు ముగిశయి మొదటి విడతలో 13 గ్రామాలు 114 సభ్యులు శిక్షణకు హాజరయ్యారూ విధులు నిధులు వార్డు సభ్యులకు బాధ్యతలపై సమగ్ర శిక్షణ ఇచ్చాడు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విషయాలు గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు ఈ కార్యక్రమం గ్రామ సెక్రెటరీ పాల్గొన్నారు.

## గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి

**- దామరగిద్ద ఎస్సై : పి.రాజు**



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు మరియు దేవాలయ పూజారులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో భద్రతను మరింత బలోపేతం చేయడం, దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ గ్రామాల్లోని దేవాలయాలలో ఉన్న విలువైన ఆభరణాలు, ఇతర వస్తువులను భద్రత దృష్ట్యా బ్యాంకుల లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. అలాగే దేవాలయాలకు పటిష్టమైన లాకింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపించిన వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, మండల పరిధిలోని సర్పంచులు, ఉప సర్పంచులు, దేవాలయ పూజారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఈవీఎంలకు కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ వెల్లడించారు. అందులో భాగంగానే శనివారం గోదాంలోని ఈవీఎంలను చెక్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గోదాం వద్ద ఉన్న సిబ్బంది హాజరు తీరు పై ఆయన ఆరా తీశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డిఓ రామచంద్రనాయక్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు జయసుధ, రాణి దేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులుగా మారి.. పాఠాలు బోధించి



**కృష్ణ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవాని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. కలెక్టర్ గా లక్ష్మి ,డీఈఓ గా అయేషా, పాఠశాల హెడ్మాస్టర్ గా గాయత్రి, ఎంఈఓ గా నందిత బాధ్యతలు నిర్వహించారు. అదేవిధంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమకు నచ్చిన సబ్జెక్టును ఎంచుకొని తోటి విద్యార్థులకు విద్యా బోధనందించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిశోర్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో బాధ్యతలను అర్థం చేసుకోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులు ఉజ్వలమైన భవిష్యత్తును అందుకొని రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదువుకొని నిజమైన ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందజేయాలని వారు ఆకాంక్షించారు. ఆనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, గోపాల్ ,రాఘవేంద్ర, షాహిన్ ,అర్చన, రేణుక,అనిల్, రేణుక దేవి, లక్ష్మీదేవి, రఘు, రంగారావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ శిక్షణా శిబిరం

**- కార్యక్రమానికి హాజరైన డికె. స్నిగ్ధ రెడ్డి**





**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సునీత ఫంక్షన్ హాల్ లో బిజెపి ఆధ్వర్యంలో పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 శిక్షణ శిబిరం 6వ తేదీ సాయంత్రం నుండి 7వ తేదీ సాయంత్రం వరకు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం లో గద్వాల మండలం, మరియు మల్దకల్ మండలం నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా పంచ పరివర్తనాలు, బిజెపి చరిత్ర, వికాసం సైదాంతిక భూమిక, మన కార్య పద్ధతి, మన దృష్టిలో కార్య విస్తరణ బూతుస్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలు ,సోషల్ మీడియా ఏఐ నమో యాప్ ల గురించి సూచనలు అంత్యోదయ ద్వారా సంతృప్త్యత్తత కేంద్ర ప్రభుత్వ పథకాలు ,కార్యకర్తల వికాసం, వికసి భారత్ ముందున్న సవాలు, బిజెపి పాత్ర మీడియా సంబంధాలు వంటి శిక్షణ కార్యక్రమాలు రాష్ట్రంలో శిక్షణ పొందిన జిల్లా నాయకులు ఈ కాలాంశాలను మండల బిజెపి నాయకులకు వివరించారు. ఈ కాలాంశాలలో సమారోప్ కార్యక్రమానికి హాజరైన డికె. స్నిగ్ధ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శిక్షణ తరగతులు రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీని ఏ విధంగా అధికారంలోకి తీసుకురావాలని వివరించడం జరిగింది కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు జిల్లా ఇంచార్జ్ బాపు రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవికుమార్ ఎక్బోటే,కేకే. రెడ్డి, మాజీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అప్సర్ పాషా,ఈ కార్యక్రమం కన్వీనర్ శ్యామ్ రావ్, కో కన్వీనర్ ,గాంజ సాయి, పెద్దల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,బిజెపి నాయకులు అయ్యపు రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తిరుపతి రెడ్డి మండల నాయకులు హాజరయ్యారు.

## కంసన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో ఆకట్టుకున్న మార్కెట్ డే



**ధన్వాడ సూర్య న్యూస్ :** కంసన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు నిర్వహించిన "మార్కెట్ డే" కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు ఆధ్వర్యంలో, ఉపాధ్యాయులు శ్వేత మార్గదర్శకత్వంలో 3వ, 4వ, 5వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రాథమిక గణిత నైపుణ్యాలు, ఆర్థిక అవగాహన, సంభాషణ సామర్థ్యం, జట్టు భావం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. మార్కెట్ డే సందర్భంగా విద్యార్థులు మొక్కలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పువ్వులు, తినుబండారాలతో వివిధ స్టాళ్లు ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల స్టాళ్లలో కొనుగోళ్లు చేసి వారిని ప్రోత్సహించారు. విద్యార్థులు డబ్బు లావాదేవీలు నిర్వహిస్తూ సరళ బిల్లులు తయారు చేయడం, మిగులు డబ్బు ఇవ్వడం వంటి అంశాలను ప్రాయోగికంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. తమ పిల్లలు చిన్నవ్యాపారస్తులుగా మారి స్టాళ్లను నిర్వహిస్తున్న తీరు చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్లాస్టిక్ రహితంగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరలక్ష్మి , పంచాయతీ కార్యదర్శి కుమారి లక్ష్మీ , ఏ పీ సి చైర్మన్ పావని వార్డు మెంబర్లు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు శ్వేత మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు




**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని స్థానిక పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు శనివారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సురేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. పదవ తరగతి విద్యార్థులు కూడా తమ అనుభవాలను పంచుకొని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్దకల్ గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి,తల్లిదండ్రులకు,గ్రామానికి,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.విద్యార్థులు భవిష్యత్తు లో మంచి ఉన్నత చదువులు చదవాలని కోరుతూ, వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్య ప్రదర్శనలు , గేయాలాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ..

**- పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏ ఈ నాగ శివ, స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని...**



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా... మక్తల్ మున్సిపాలిటీలోని 16వ వార్డులో డ్రైనేజీ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏఈ నాగ శివ హాజరయ్యారని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలవుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఐదు దశలలో 99 రోజులపాటు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ఈ నెల ఆరు నుండి నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలవుతుందని అన్నారు.ఏప్రిల్ 2వ తేదీన గ్రామస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు, 16 న మండల స్థాయిలో, మే 2 న నియోజకవర్గ స్థాయిలో, 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్రస్థాయి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, డ్రైవ్ లైవ్, సంక్షేమం, పల్లె అభివృద్ధి, పచ్చదనం పర్యావరణం, మహిళలు, యువత క్రీడలు, విద్య, పర్యాటకం తదితర అంశాలన్నింటికీ సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వాకిటి హనుమంతు, వల్లంపల్లి లక్ష్మణ్ , శాలంబిన్, అల్కూరి రవికుమార్, రహీం, మహమ్మద్, మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్, రాజశేఖర్, గఫర్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన మోహన్ రెడ్డి




**ధన్వాడ సూర్యన్యూస్:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధన్వాడ మండలం, మణిపూరాం గ్రామానికి చెందిన వింజమూరు మోహన్ రెడ్డి నీ నియమస్తూ నియామక మాత్రం అందజేసిన తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ సెంట్రల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్ రావు .ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో ఉన్నటువంటి సమస్యలపై వారి అభివృద్ధికై, అభ్యున్నతికై పోరాటం చేస్తున్నని తెలియజేశారు.

## విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి



**కోయిలకొండ సూర్యన్యూస్:** విద్యార్థులు బాగా చదువుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినప్పుడేభవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ సుజాత ఆనంద్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో ఉన్నవీరభద్ర పాఠశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదివి పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి వీరభద్ర పాఠశాలకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలియజేశారు. పదవతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకువచ్చినప్పుడు సమాజంలో గుర్తింపు ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. జిల్లాలోనే వీరభద్ర మోడల్ హై స్కూల్‌ను ప్రథమ స్థానంలో నిలపాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, రవి నాయక్,గ్రామ ఉపసర్పంచ్ డి తిరుపతయ్య గౌడ్, వార్డు సభ్యులు ఎం రామస్వామి, భరత్ కుమార్, పానుగంటి నాగేష్, రవి, నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్, పాఠశాల కరస్పాండెంట్ బి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ దీన్నే గ్రామంలో జజ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ దొడ్ల కవిత.



**వీపానగండ్ల సూర్య న్యూస్:** గోపాల్ దీన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రాజ సబ్ ప్లాన్ నిధుల ద్వారా 20 లక్షల రూపాయల జజ రోడ్లు మంజూరు కావడం జరిగింది. ఈ పనులను గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత భూమి పూజ చేసే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి మా దేయమని, గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ పార్టీలకతీతంగా సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం నారాయణ గ్రామ ఉపసర్పంచ్ వెంకటస్వామి, కార్యదర్శి కరుణాకర్, వార్డు మెంబర్స్ కురుమయ్య, చంద్రయ్య, లలితమ్మ,భాగ్యమ్మ, పద్మమ్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఎల్ల స్వామి, గ్రామ రైతులు రాజ వర్ధన్ రెడ్డి, బాల్ సామ్ రెడ్డి, భాస్కర్, పరమేష్, మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సిరసనగండ్ల బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**- బ్రహ్మోత్సవాలు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**





**చారకొండసూర్య న్యూస్ :** మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుంచి అంగరంగ వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం శిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ ధేరం రామశర్మ అధ్యక్షతన బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని సిరసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పది రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తులకు ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత ఏర్పాట్లు, నీడకు చలువ పందిళ్లు తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. భక్తులకు సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతక ముందు ఎమ్మెల్యే వంశీకృష్ణ స్వామి వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ ధేరం మల్లికార్జున శర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు, సర్పంచ్ కామెల్ల రామస్వామి, ఆలయ మేనేజర్ నిరంజన్, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి సై రెడ్డి వెంకట్ రెడ్డి, సీఐ రఘువీర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి, తహసిల్దార్ ఉమా, ఎంపీడీవో శంకర్ నాయక్ ,ఎస్సై వీరబాబు, ఆయా శాఖల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్, ఉప సర్పంచ్ కళ్ళు సురేందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు లక్ష్మణ్ నాయక్, బోడి శివరాం నాయక్, జ్యోతి, రవికుమార్, సహదేవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి మహేందర్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాని జైపాల్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, నాయకులు నరసింహారెడ్డి, వెంకటయ్య యాదవ్, భీముడు నాయక్, నారాయణ్ సందీప్ రెడ్డి, ఎరుకలి గణేష్ గౌడ్, రాంపాల్ నాయక్,గోరటి శివ, జేసిబీ వెంకటయ్య,కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మహిళాభ్యున్నతి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణిందర్




**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** విద్యతోనే మహిళాభ్యున్నతి, మహిళా సాధికారిత సాధ్యమని, మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని నారాయణపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి సూచించారు. సరైన అవకాశాలు కల్పిస్తే అతివలు సమర్థవంతంగా అనుకున్నది సాధిస్తారన్నారు. సమాజంలో మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు, అవకాశాలు ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రత కోసం,ఉపాధి అవకాశాల కోసం ఓఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబంలో మగ పిల్లలు ఎక్కువ.. ఆడపిల్లలు తక్కువ అనే భేద భావం పోవాలని, మగ, ఆడ పిల్లలను సమాన దృష్టితోనే చూడాలని సూచించారు. మహిళలు ప్రధానంగా మూడింటిపై నాలెడ్జ్ పెంచుకోవాలన్నారు. మహిళలు తమకు ఉన్న హక్కులపై, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వీటితో పాటు విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏ తల్లిదండ్రులైన తమ పిల్లలకు ఇచ్చే గొప్ప వరం చదువే అని ఆయన స్పష్టం చేశారు. వేదికపై ఉన్న మహిళలు కూడా వాళ్ళ తల్లిదండ్రుల సహకారం ప్రోత్సాహంతోనే ఒక ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. చిన్న స్థాయి నుంచి దేశ స్థాయి కి ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ మాట్లాడుతూ.. పురుషులతో సమానంగా మహిళలు రాణించాలని అన్నారు. ఆర్థిక,రాజకీయ రంగాలలోనే కాకుండా ఎంచుకున్న ప్రతీ రంగంలో ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. మక్తల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వాకిటి మానస మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ గా గెలిచిన తనకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చైర్ పర్సన్ అవకాశం ఇస్తే అంత పెద్ద బాధ్యత నేను మోయగలనా అని మంత్రితో విన్నవించానని.. కానీ మంత్రి మాత్రం పురిటి నొప్పులనే తట్టుకున్న తల్లులకు ఇదేం పెద్ద బరువు కాదని హితవు చెప్పి తనను చైర్ పర్సన్ చేశారని ఈ సందర్భంగా వాకిటి మానస చెప్పారు. నిజానికి చెల్లిగా,తల్లిగా, భార్యగా, కోడలిగా ఎన్నో బాధ్యతలను నిర్వర్తించే మహిళలు ఏ రంగంలో నైనా రాణిస్తారని నమ్మకం తనకు వచ్చిందని ఆమె అభిప్రాయ పడ్డారు. అయితే ప్రస్తుత సమాజంలో భర్త, పిల్లలు అని కాకుండా ఉమ్మడి కుటుంబానికి మహిళలు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డిని, డిఆర్డిఓ మొగులప్ప, ఆర్టీవో మేఘా గాంధీని డీడబ్ల్యుఓ రాజేందర్ గౌడ్ ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేసిన ఐసిడిఎస్ నారాయణపేట, మక్తల్ ప్రాజెక్టుల పరిధిలోని సిడిపిఓలు, ఏ సిడిపివోలు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు, సిబ్బంది,కేస్ టేకర్లు, పోలీసులను శాలువా, మెమెంటో తో సన్మానించారు. వీరితో పాటు నారాయణపేట, మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్లను, వైస్ చైర్ పర్సన్లను, వార్డు కౌన్సిలర్లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యుసీ అశోక్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మంజుల, మహిళా కౌన్సిలర్లు కందన్ పల్లి సత్యమ్మ, జయశ్రీ, భాగ్యవతి, అరుణ,బండి రాజేశ్వరి, కల్పన రఘురామయ్య, శ్వేతా వెంకటేష్, డీడబ్ల్యుఓ కార్యాలయ ఉద్యోగులు సాయి, నర్సిములు, శైలజ, కరిష్మా, భారతి, సఖి సెంటర్ నిర్వాహకురాలు క్రాంతి రేఖ, అంగన్ వాడీ టీచర్లు, పట్టణ మహిళా సంఘాల సభ్యులు, సెర్ఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే అంకితమైన కాకర్లకు ఉత్తమ అవార్డు అందజేసిన కేటీఆర్

**- నిరుపేదల పెన్నిధిగా పేరు తెచ్చుకున్న నారాయణమ్మ**

**- కాకర్ల నారాయణమ్మ సేవలు వెలకట్టలేనివి**

**- మాజీ మంత్రి కే.తారక రామారావు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రజాసేవకే అంకితమైన నారాయణమ్మకు ఉత్తమ మహిళా అవార్డు పొందారు. పాడి పరిశ్రమతో స్వయం ఉపాధి పొందుతూ ప్రజాప్రతినిధిగా ప్రజలకు ఎన్నో సేవలు చేస్తూ ముందుకు సాగుతున్న నారాయణపేట సింగర్ బేస్ కు చెందిన కౌన్సిలర్ నారాయణమ్మకు హైదరాబాదులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో కాకర్ల నారాయణమ్మకు ఉత్తమ రైతు అవార్డును కేటీఆర్ చేతులమీదుగా అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఆమెకు తమ రైతు అవార్డు కూడా పొందడం జరిగిందని గుర్తుచేశారు. ఉత్తమ రైతుగా ఉంటూ తన వార్డులోని పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి ఆధార అభిమానాలను పొందుతూ మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డు నుండి టిఆర్ఎస్ పార్టీ నుండి నామినేషన్ వేసి ఘనవిజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శభాష్ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ అంటూ కితాబ్ ఇచ్చారు. 2016 జూన్ నెలలో తమ పురస్కార అవార్డును కాకర్ల నారాయణమ్మ అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారని ఆయన గుర్తు చేశారు. 2008 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా అవార్డు డాక్టర్ చిన్నారెడ్డి చేతుల మీదుగా కాకర్ల నారాయణమ్మ అవార్డు అందుకున్నారు పేదలకు ఆసరాగా కొడుకు పేరు పైన ఒక ట్రస్టు పెట్టి ఆ ట్రస్టు నుండి నిరుపేద మహిళలకు తాళిబొట్లను మెట్టెలను అందించి ఆమె ఔన్నత్యాన్ని గుర్తుచేశారు. ఈ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు కూడా బాటలు బాటలు వేస్తూ క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహించి తన కొడుకు నాతోనే ఉన్నాడంటూ గెలుపొందిన వారికి బహుమతులను అందించి ఆమె తృప్తి పొందిందని ఆయన గుర్తు చేశారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా కాకర్ల నారాయణమ్మకు ఉత్తమ మహిళగా అవార్డు ఇవ్వడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ నారాయణమ్మ సేవలను గుర్తిస్తూ రానున్న కాలంలో ఇలాంటి సేవలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సవిత ఇంద్రారెడ్డి సత్యవతి రాథోడ్ సునీత లక్ష్మారెడ్డి లతోపాటు మహిళలు పాల్గొన్నారు.

# అభంగ పట్టణం గ్రామంలో గ్రంథాలయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి..

### గ్రంథాలయ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ సిర్ర వంశీ



**కోయిలకొండ సూర్య న్యూస్:** కోయిలకొండ మండలం అభంగపట్నం గ్రామంలో గ్రంథాలయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి కి గ్రామ సర్పంచ్ సిర్ర వంశి గ్రామస్తులతో కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ జనాభాకు అనుగుణంగా గ్రామంలో గ్రంథాలయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజా అవసరాలను తీర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామంలో చాలా కాలంగా గ్రంథాల య కేంద్రం లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజమణి చంద్రయ్య, రాజు, మేకల రఘు, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**నవాబుపేట్ సూర్య న్యూస్:** అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఓటిప్పర్‌ను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కారూర్ గ్రామానికి చెందిన ఉమాపతి(45)అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున ఉదండాపూర్ డ్యాం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి భక్తుల పూజలు



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనీ స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు దేవాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక మాజీ ఎంపీపీ సత్యారెడ్డి నిర్మించిన అన్నదాన సత్రంలో దేవాలయం తరఫున అన్నదానం ఏర్పాటు చేసి భక్తులకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, రామచంద్రారెడ్డి, రాముడు, వీరారెడ్డి భక్తులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కుమారుని వివాహ మహోత్సవ ఆహ్వానం



**ధరూర్ సూర్య న్యూస్:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాకేత రెడ్డి వివాహం సందర్భంగా ఈనెల 14న జరగనుండగా వివాహ మహోత్సవానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పెద్ద చింత రావుల శ్రీ ఆంజనేయ స్వామి ప్రధాన అర్చకులు ఆధ్య కేశవాచారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధరూర్ సర్పంచ్ డి ఆర్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,ఉన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీరేణుక ఎల్లమ్మ ఉత్సవాలు



**తెలకపల్లిసూర్య న్యూస్ :** శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు మండల కేంద్రమైన తెలకపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం నుండి బొడ్రాయి వరకు బోనాలతో ఊరేగింపుగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లిని గంగాకు తీసుకెళ్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకు సన్మానం

### - మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించిన సర్పంచ్ పల్లవి శేఖర్



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలానికి నూతనంగా ఇంచార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన వేంకటేశ్వర్లు ను దేవుని తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ పిల్లి పల్లవి శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిల్లి పల్లవి శేఖర్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ స్థాయికి సమర్థవంతంగా చేరేందుకు ఎంపీడీవో వేంకటేశ్వర్లు నాయకత్వం దోహదపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో వేంకటేశ్వర్లు కి గ్రామ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలులో అధికారుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో తాము పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. చంద్రశేఖర్, విగ్నయ్య, లక్ష్మయ్య, వార్డు సభ్యులు పి. నాగరాజు, పి. శ్రీరాములు, రమేష్, శంకర్, శ్రీకాంత్, దేవుని తిరుమలాపూర్ గ్రామ కార్యదర్శి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రతతో సుందరంగా చంద్రబండ తండా

### - ప్రజాపాలన ప్రణాళికతో గ్రామాల్లో శుభ్రతకు ప్రాధాన్యం. సర్పంచ్ కెళవత్ చిట్టి శంకర్ నాయక్

### - ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమం




**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చంద్రబండ తండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం విస్తృత స్థాయిలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కేళావత్ చిట్టి శంకర్ నాయక్, ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల పరిసరాల్లో శుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గిరిజన భవనం (గ్రామ పంచాయతీ కార్యాలయం) చుట్టూ పేరుకుపోయిన చెత్తను తొలగించి గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక నాయకులు కలిసి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన గ్రామ వాతావరణం నెలకొల్పవచ్చని గ్రామ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కేళావత్ చిట్టి శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్ మౌనిక, వార్డు సభ్యులు శంకరమ్మ, హన్మంతు నాయక్, బుట్టి తారు నాయక్, గ్రామ నాయకులు బాస్కర్, రామశీల, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా స్వచ్ఛత కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో విద్యార్థులకు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

### - విద్యార్థులకు అవగాహన పీహెచ్సి వైద్యాధికారిని డా. ఆయేషా



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విజయవంతమైన వైద్య శిబిరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్య కిరణ్మయి ఆదేశానుసారం, పీహెచ్సి వైద్యాధికారిని డా. ఆయేషా ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నా కేజీబీవీ స్కూల్ ను సందర్శించి విద్యార్థులకు జిల్లా ఆసుపత్రి నుండి వచ్చిన గైనకాలజిస్ట్ డా. శ్రేయ, పెడియాట్రిస్ట్ డా. కీర్తి, విద్యార్థులను పరీక్షించి చికిత్స చేయడం జరిగినది. విద్యార్థులకు ప్రత్యేకంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేయడం జరిగినది. ఆర్బిఎస్కే టీం డా.సామ్రీన్ కౌసర్, డా. విజయకాంత్ విద్యార్థులను పరీక్షల సమయంలో మానసికంగా ఆందోళన చెందకుండా ఉండాలని తెలియజేయడం జరిగినది. ఏదైనా సమస్య వస్తే 14416 టెలి మానస్ నంబర్ ఫోన్ చేసినట్లయితే పరిష్కారం దొరుకుతుందని వైద్యాధికారిని డాక్టర్ ఆయేషా తెలియజేశారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమంలో సూపర్వైజర్ విజయభాస్కర్, ఎస్.ఓ . గోమతి, ఏఎన్ఎం చంద్రకళ, పద్మలత, ఊర్మిళ ,మరియు ఆశాలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల కు అవగాహనా సదస్సు



**రాజోలి సూర్య న్యూస్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో రైతు వేదిక లో నిర్వహించిన చేనేత కార్మికుల కు కాంప్యూటరైజ్డ్ జకార్డ్ మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటిలో ఉండే రాయితీలు ప్రోత్సాహకాలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేరి కల్చర్ జాయింట్ డైరెక్టర్ లత హాజరైయ్యారు మరియు సెంట్రల్ సిల్క్ బోర్డు అధికారులు సైంటిస్ట్ లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సెరికల్చర్ జె డి లత మాట్లాడుతూ చేనేత కార్మికులు సంప్రదాయ నేతతో పాటు కొత్త డిజన్స్ ద్వారా చీరలు నేసి ప్రస్తుత పోటీ ప్రపంచంలో ముందుకెళ్లాలని సూచించారు గద్వాల్ చీరలు చాల అందంగా మరియు నాణ్యత కలగలిసి ఉంటాయి అని అన్నారు ఈ కాంప్యూటరైజడ్ జకార్డు మీకు బాగా ఉపయోగపడుతునని సూచించారు కేంద్ర ప్రభుత్వం 50శాతం రాష్ట్ర ప్రభుత్వం 25శాతం వాటదారు 25శాతం మొత్తం 75శాతం రాయితీ ద్వారా లభిస్తుంది కావున కావలసిన వారు అప్లికేషన్ పూర్తి చేసి ఇవ్వాలని అన్నారు ఈ సందర్భంగా చేనేత కార్మికులు కొన్ని సమస్యలను జె డి లత దృష్టి కి తీసుకెళ్ళారు ముఖ్యంగా వర్క్ షెడ్ గతంలో ఇస్తామని అన్నారు కానీ మాకు ఇంతవరకూ రాలేదు మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సి గంగిరెడ్డి వార్డు సభ్యులు చేనేత మరియు జౌళి శాఖ అధికారి సంధ్యారాణి చేనేత సహకార సంఘం డైరెక్టర్ డి.శ్రీనివాసులు వంక మహేష్ పి.దస్తగిరి చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి : అమ్రాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్.



**పదర. సూర్య న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని అమ్రాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ తెలిపారు. అమ్రాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శనివారం నాడు ఏర్పాటుచేసిన హిందు. ముస్లిం. పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ హిందువులు. ముస్లింలు ఐకమత్యంతో. సమన్వయంతో త్వరలో జరగబోయే రంజాన్. ఉగాది పండగలను ప్రశాంత వాతావరణం లో శాంతి భద్రతలకు విఘాతం జరగకుండా కులమతాలకు అతీతంగా పర్వదినాలను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే రెండు కులాల పెద్దలతో చర్చించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సిఐ శంకర్ ఇరు వర్గాల పెద్దలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హనుమంత రెడ్డి. కిసాన్ సెల్ అధ్యక్షులు బాల్ లింగం గౌడ్. అమరేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ తిప్పర్తి శ్రీనివాస్. ముస్లిం మైనార్టీ నాయకులు ఇక్బాల్. జమీల్. నాయక్ సర్దార్. ఇరు మతాల పెద్దలు. యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా డెంగు లాంటి వ్యాధులు రాకుండా కాపాడండి : సిపిఎం నాయకులు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని దామరగిద్ద గ్రామ సర్పంచ్ అర్దన్ కనికిరెడ్డి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జోషి మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ నిర్మాణం అలాగే దోమలు ఈగలు విపరీతంగా పెరిగినాయి కాబట్టి , ప్రజలకు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారు కోరారు. గ్రామంలో అర్హులైన వారందరికీ పెన్షన్లు మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కనకప్ప, మహేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురుకుంటలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన బోవళ్ళ గణేష్(21)అనే యువకుడు ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.కాగా ఇటీవల జరిగిన హోలీ పండుగ రోజు గణేష్ తన స్నేహితులతో మద్యం సేవించి గొడవ పడడం జరిగింది.ఈ విషయమై గణేష్ ని తండ్రి వీరన్న మందలించడం జరిగింది.కాగా ఈనెల 6వ,తేదీన గణేష్ తన ఆటో తీసుకొని బయటికి వెళ్లడం జరిగింది.రాత్రి అయిన గణేష్ ఇంటికి రాకపోవడంతో తండ్రి వీరన్న ఫోన్ చేసి అడగగా నవాబుపేటలో ఉన్నానని ఇంటికి వస్తానని చెప్పడం జరిగింది.కానీ గణేష్ ఇంటికి రాకుండా అదే గ్రామానికి చెందిన బోవళ్ళ రాజశేఖర్ మామిడి తోటకు వెళ్లి,తోటలోని షెడ్ పైకప్పు రాడ్ కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.శనివారం గణేష్ తండ్రి వీరన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం
## విద్యుత్ శాఖ ఏఈ జానకి రామ్ నాయక్



**చారకొండ, సూర్య న్యూస్ :** మండలంలోని చారకొండ, సిరుసనగండ్ల సబ్ స్టేషన్ పరిధిలో ఆయా గ్రామాలకు ఆదివారం ఉదయం 11 గం. నుండి 9గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ జానకిరాంనాయక్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ తీగ కింద చెట్లు కట్ చేయడంతో పాటు మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు, రైతులు, వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక



**నవాబుపేట్ సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6వ,తేదీ నుండి జూన్ 12వ,తేదీ వరకు ప్రతిష్ఠాత్మకంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పేరిట 99రోజుల కార్యాచరణ శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కొనసాగడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు,పాలకమండలి సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలోని పాఠశాలలను,అంగన్వాడి కేంద్రాలను,ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాలను, గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రత,చెత్త తొలగింపు,డ్రైనేజీల శుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**- సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం**
**- ప్రభుత్వం మహిళల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది**
**- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న**
**- జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి**
**- ఎమ్మెల్యే, జిఎంఆర్ సతీమణి జి, కవిత మధుసూదన్ రెడ్డి**









**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శని వారం చిన్నచింతకుంట మండల వనరుల కేంద్రంలో జిల్లా ఆవోపా మరియు మండలంలోని అన్ని గ్రామాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ సభకు అధ్యక్షత వహించిన మండల విద్యాధికారి పీ మురళీకృష్ణ ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే ,జిఎంఆర్ సతీమణి జి కవిత మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో చైతన్యవంతులుగా ఉండి తల్లిగా భార్యగా అక్కగా చెల్లిగా గురువుగా బాధ్యతలు నిర్వహించడమే కాకుండా సమాజంలో ఆదర్శవంతులుగా ఉండాలని ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి అందరి మహిళ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేయడము జరిగింది అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి జి, కవిత మాట్లాడుతూ మహిళల యొక్క సాధికారతను మరియు మహిళలు అన్ని రంగాలలో ధైర్యంగా నిలబడి రాష్ట్ర దేశంలో అంతర్జాతీయ రంగాలలో అన్నింటిలో మొదటి వరుస నిలబడి ఎలాంటి వెనకడుగు వేయకుండా అధైర్య పడకుండా ఇంకా దేశంలో మహిళల రక్షణ కోసం కొత్త చట్టాలు తెచ్చి అక్కడక్కడ జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి మండల విద్యాధికారి పి, మురళీకృష్ణ ను అభినందించడం జరిగింది. అనంతరం మహిళలకు కొన్ని పన్ని ఇండోర్ గేమ్స్ నిర్వహించి అట్టి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శిరీష మండల పరిధిలోని పర్దిపూర్ పాఠశాల వర్కర్ జయమ్మ ను శాలువాతో ఘనంగా మండల విద్యాధికారి తో పాటు వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ నరసింహ, వైద్యాధికారి శిరీష అంగన్ వాడి సూపర్ వైజర్, రజిత పాఠశాలల హెచ్ఎంలు నేపాల్, ఉదయ భాస్కర్, వెంకట్ రాములు, పర్వీన్ బేగం, ఉమాదేవి, సిఆర్పిలు, విజయసింహ, ప్రవీణ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్, మజార్ ఎం ఐ ఎస్, కవిత, ఐఈడి ,ప్రసన్న కుమారి ఆయా గ్రామాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు......

**- కల్వాల్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం....**



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల పరిధిలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కల్వాల్‌లో స్వయం పరిపాల దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు పాత్రలను పోషిస్తూ ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్లుగా వ్యవహరించి చిన్నారులకు పాఠాలు బోధించడంతో పాటు పాటలు నేర్పిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నందిని ఐదవ తరగతి విద్యార్థిని కలెక్టర్గా బాధ్యతలు చేపట్టగా, హర్షవర్ధన్ డీఈఓగా, సోనీ ఎంఈఓగా, ప్రకాష్ రాజు ప్రధానోపాధ్యాయుడిగా వ్యవహరించారు. అలాగే ఆనంద్, అర్జున్, హరినాథ్, కార్తీక్, నవీన్, లక్ష్మణ్, గురు, గీత, గౌతమి, వైష్ణవి, పవిత్ర, శైలజ, చందన, ఆలకనంద తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నప్ప, ఉపసర్పంచ్ యాదమ్మ, కురుమయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అంజమ్మ, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు సుదర్శన్, అనిత మేడం తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయుల పాత్రలను పోషించడం ద్వారా నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు కొత్త అనుభూతిని అందించడంతో పాటు పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది.

## నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన : ఏవో నర్మద



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండలం, పరిధిలోని దాసుపల్లి రైతు వేదిక నందు సమీకృత ,సమగ్ర వ్యవసాయం ,వాతావరణ ఆధారిత పంటలు మరియు నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించే విధానం అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి పి నర్మద , వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రైతుల అవగాహన కార్యక్రమం లో మాట్లాడుతూ పంటల మార్పిడి, ప్రకృతి ఆధారిత వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ అధికంగా రసాయనాలు కలుపు మందులు వినియోగించడం వల్ల మట్టిలో ఉన్న ఉపయోగకర సూక్ష్మజీవులు తగ్గిపోయి ,భూమిలో కర్బన పదార్థం కూడా తగ్గటం వల్ల నేల సారవంతం తగ్గి దిగుబడులు తక్కువ పొందడం జరుగుతుంది. కావున తప్పని పరిస్థితుల్లో సూచన మేరకు మాత్రమే పురుగుమందుల వాడకం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కె.వి.కె సైంటిస్ట్ శైల మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం సాగవుతున్నటువంటి మొక్కజొన్నలో బ్యాక్టీరియల్ కాండం కుళ్ళు తెగుళ్ల నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా స్ట్రెప్టో సైక్లిన్ అనే మందులను మొక్క మొదల్లో పిచికారి చేసుకోవాలని, టర్సీకం ఆకుమచ్చ తెగులుకు టిల్ట్ అనే మందు 200 మిల్లీలీటర్లు ఎకరానికి పిచికారి చేయాల్సిందిగా అదేవిధంగా, వరిలో కనిపిస్తున్నటువంటి అగ్గి తెగులుకు ట్రై సైక్లోజోల్ 120 గ్రామ్స్ పిచికారి చేయాల్సిందిగా, అధిక సాంద్రత పత్తి రకాలను ఉపయోగించి దిగుబడులను పెంచుకోవచ్చని అదే విధంగా సమీకృత వ్యవసాయంలో భాగంగా పట్టుపురుగు పెంపకం విధానం గురించి కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధి పి.నర్మద మరియు అసిస్టెంట్ ప్రొఫెషన్ రాజేష్ కుమార్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోష్ కుమార్ ,రాజు, రాజ్ కుమార్ ,రమేష్ ,అన్వర్ పాషా ,శ్రావ్య మరియు రాధిక మండల రైతులు హాజరు కావడం జరిగింది.

సూర్య
www.suryaa.com

ఆదివారం
8 మార్చి 2026

## అంగన్వాడిని పరిశీలించిన గ్రామ సర్పంచ్



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మండలంలోని మసిగుండ్లపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శ్రీశైలం యాదవ్ శనివారం పరిశీలించారు. అంగన్వాడి సెంటర్లో నమోదైన గర్భిణీ స్త్రీలు, బాలింతలు,చిన్నపిల్లల సంఖ్య ను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలు ప్రతి ఒక్కరికి సక్రమంగా అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్ధన్, వార్డు సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మిడ్జిల్ సూర్య న్యూస్:** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. విద్యార్థులు చక్కగా తయారై ఉపాధ్యాయులుగా చక్కటి ప్రదర్శనను చూపించారు. వారి యొక్క ప్రదర్శనను పాఠశాల ఉపాధ్యాయులు పరిశీలించారు. సర్పంచ్ డోలు మంగమ్మ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరకద్ర మండలంలో అధికారుల శ్రమదానం



**దేవరకద్ర సూర్య న్యూస్ :** ప్రజా పాలన ప్రణాళికలో భాగంగ రెండో రోజు అయినా శనివారం మండల పరిధిలోని జినుగురాల, బసయపల్లి గ్రామాలలో ఎంపీడీవో శ్రీనివాసరావు, అధికారులు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయంలో పేర్కొని పోయిన చేత్తాచెదారని అధికారులు శ్రమ దానంచేసి తొలగించారు. కార్యాలయము శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బలరాం, సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట పట్టణంలోని శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వేడుకలను శనివారం పట్టణంలోని లైన్స్ క్లబ్ పాఠశాలలో 31 వ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు గత కొన్ని రోజులుగా విద్యార్థులకు టీచర్లు ఎంతో చక్కగా డ్యాన్సులు ఆట పాటలతో ప్రత్యేకంగా చిన్నారుల నృత్యాలు చూపరులను అకట్టుకున్నాయి ఇట్టి కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్పర్సన్ శ్వేత సత్య యాదవ్ పాఠశాల కరస్పాండెంట్ శేషమ్మ మురళీధర్ సాయి లీల రెడ్డి హెచ్ ఏం బాలప్ప పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు

## మండల నూతన తహసిల్దార్ సరస్వతి



**రేవల్లి సూర్య న్యూస్ :** రేవల్లి మండలానికి నూతన తహసిల్దారుగా సరస్వతి శనివారం బాధ్యతలు స్వీకరించరు. సరస్వతి వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బదిలీపై రేవల్లి మండల తాసిల్దారుగా వచ్చారు. మండల తహసీల్దార్ గా ఉన్న లక్ష్మీదేవి కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

## అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం పాఠశాలలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రార్థన సమయానికి పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు ప్రత్యేక వస్త్రాలంకరణతో ఆకట్టుకున్నారు. అనంతరం టీచర్లుగా బాధ్యతలు స్వీకరించి పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలో బోధిస్తుండగా ఇతర విద్యార్థులు ఎంతో ఆసక్తిగా వినడం అందరినీ ఆకట్టుకుంది. రోజంతా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం బోధనలో ప్రతిభ కనబరిచిన టీచర్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.కార్యక్రమాన్ని నూతన డీఈవో అనన్య, ఎంఈఓ వైష్ణవి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్ నవీన కుమారి, హెచ్ఎం కావ్యశ్రీ, ఉపాధ్యాయులు నందిని, చాందిని, ప్రత్యూష, మైత్రి, గౌరీ, పీఈటీ జయకర్, అటెండర్ హర్మన్, పాఠశాల అటెండర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం : ప్రిన్సిపల్ బగవేణి నరసింహులు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా శనివారం కళాశాల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహ్మలు సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించిన అంశాలను వివరించారు. ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కలిసి కళాశాల ఆవరణలో శ్రమదానం చేపట్టారు. ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, చుట్టూ పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేశారు. అలాగే కళాశాల గదుల్లోని అనవసరమైన వేస్ట్ పేపర్లు, ఇతర వ్యర్థాలను తొలగించి గదులను శుభ్రంగా సర్దిచేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహ్మలు మాట్లాడుతూ విద్యాసంస్థల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని అన్నారు. కళాశాల ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హైజీనిక్ వాతావరణం కోసం ప్రతిరోజూ శుభ్రతను పాటించాలని సిబ్బందిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని శ్రమదానంలో భాగస్వాములయ్యారు.

## విద్యార్థులకు నూతన మూత్రశాలలు ప్రారంభించిన సర్పంచ్ మొట్టే కుర్మయ్య



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మొట్టే కుర్మయ్య శనివారం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన 100 రోజుల ప్రజాపాలన ప్రణాళిక ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నక్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన మూత్రశాలలను సర్పంచ్ మొట్టే కుర్మయ్య ప్రారంభించారు. అనంతరం పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కలిసి పాఠశాల ఆవరణను ఊడ్చి శుభ్రం చేశారు. అలాగే గ్రామంలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ వైద్య సిబ్బంది గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలకు బీపీ, నాడి పరీక్షలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సర్పంచ్ మొట్టే కుర్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్త రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మేకల మల్లేష్, వార్డు సభ్యులు నీలం అల్లిమ్మ, దాసరి శ్రీశైలం, పశ్వుల శంకర్, మొట్టే నరసింహ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, జీపీవో కృష్ణ, హెచ్ఎం శరణ్య మహేశ్వరీ, ఏఎన్ఎమ్, మాజీ వార్డు సభ్యులు సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు ఈశ్వరయ్య, స్వాములు, దస్తగిరి, భాస్కర్, చంద్రయ్య, విష్ణు, కర్ణకార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లింగుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడి పరిష్కారానికి 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'

### - జెండా ఊపి ప్రారంభించిన జాయింట్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్



**పెబ్బేరు సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుకు చేరేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కీమ్యానాయక్ మరియుమున్సిపల్ చైర్మన్అక్కిశ్రీనివాస్ గౌడ్ సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం పెబ్బేరు మున్సిపాలిటీలో శనివారం ప్రారంభించారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ కీమ్యా నాయక్ మరియు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతరం రెండో వార్డు వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల ముంగిటకే పరిపాలనను తీసుకురావడమే 'ప్రజా పాలన' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డులోనూ షెడ్యూల్ ప్రకారం దరఖాస్తులు స్వీకరిస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజలు సమర్పించే దరఖాస్తులను అత్యంత పారదర్శకంగా పరిశీలిస్తామన్నారు.మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అద్భుత అవకాశాన్ని పెబ్బేరు పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించినట్లు తెలిపారు. తదనంతరం ఆదివారం మహిళా దినోత్సవ సందర్భంగా మున్సిపల్ మహిళా సిబ్బందిని మున్సిపల్ పాలకవర్గం మరియు అధికారులు వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ చైర్మన్ ప్రమోదిని వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి: సిపిఎం డిమాండ్



**గద్వాల్ సూర్య న్యూస్ :** గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, కూలీలకు 200 రోజులు పని కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. అఖిలభారత కమిటీ మేరకు శనివారం గద్వాల మండలంలోని కొత్తపల్లి,గుంటుపల్లి గ్రామాలలో ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగా యోజన వి బి జి రామ్ జి అనే బిల్లును తీసుకొచ్చిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్లో మంద బలంతో, అఖిలపక్ష రాజకీయ పార్టీలతో ఏమాత్రం చర్చలు, సంప్రదింపులు లేకుండా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి ప్రజాస్వామిక విధానాలకు పాల్పడిందని విమర్శించారు. ఉపాధి హామీ ఇకపై చట్టంగా ఉండబోదని,అది కేవలం ఒక పథకంగా మాత్రమే ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో యంత్రాలను ఉపయోగించేవారు కాదని కేవలం మానవ శ్రమ మాత్రమే ఉండేదని, కానీ వీబిజిరాంజీ బిల్లులో ఉపాధిలో యంత్రాలు,యంత్ర పరికరాలను వినియోగించుకోవచ్చు అని చట్టం చేశారని, దీనివల్ల కూలీలకు పని దినాలలో కోతలు పెరుగుతాయని, ధనవంతులకు లాభాలు పెరుగుతాయని తెలిపారు. దేశంలో గ్రామీణ కూలీల ఉపాధిని దెబ్బతీయడానికి, సంక్షేమం నుండి తన బాధ్యతను తప్పించుకోవడానికి ప్రభుత్వం ఈ విధంగా చేసిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని చట్ట రూపంలో కాకుండా సంక్షేమ పథక రూపంలో అమలు చేయడం వల్ల ప్రజల ఉపాధికి హామీ ఉండబోదని, నిధుల సంఖ్యను సైతం తగ్గించారని తెలిపారు. ఉపాధి హామీకీ మూడు లక్షల కోట్లు అవసరం ఉండగా కేవలం 90 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఒకవైపు కూలీలకు కేటాయింపులలో కోతలు పెడుతూ మరోవైపు కూలీలకు పని దినాలు పెంచామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి,విబిజి రామ్ జీ బిల్లు రద్దుచేసి, కూలీలకు పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

## - మనిగిల్లలో భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి సూర్య న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం చేపట్టిన పేదింటి కళ నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణానికి నేడు మణిగిళ్ళ గ్రామంలో లబ్ధిదారులు వడ్డే చిట్టెమ్మ భర్త వెంకన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికై మనగిల్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి, ముగ్గుపోసి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. పేదింటి వారికీ ఇండ్లు మంజూరు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ రంగంలో ఓబీసీలకు మరింత ప్రాధాన్యత కల్పించాలి

## - డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** గ్రామస్థాయి నుంచి రాజకీయం, పరిపాలన వ్యవస్థలో ఓబీసీలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో శనివారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం జాతీయ అధ్యక్షుడు అనిల్ జైహింద్ ఆధ్వర్యంలో ఓబీసీ సముదాయాల సమస్యలపై కీలక సమావేశం జరిగింది. తెలంగాణలో ఓబీసీ సముదాయాల ప్రస్తుత పరిస్థితి, ఇప్పటివరకు జరిగిన పురోగతి, ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ నిర్వహించారు. సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి హోదాలో సంజీవ్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తున్నట్లు తెలిపారు. ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన విధానం మేరకు బడుగు, బలహీన వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం పనిచేద్దామని అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో ఓబీసీ సెల్ ఇన్చార్జి రుద్ర సంతోష్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్



**మల్దకల్ సూర్య న్యూస్:** 99 రోజులు 10 సూత్రాలు సమగ్రాభివృద్ధికి మార్గాలు 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 10 కీలక అంశాలతో రేవంత్ సర్కార్ కార్యాచరణలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ఎల్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పారిశుధ్యం పనులను గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు జరిగే కార్యచరణ విధానాన్ని అమలు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అందుకు గ్రామ అధికారులు, పంచాయతీ వర్కర్స్, సిబ్బందితో సహా ఒక మార్పుకు పునాదిగా కార్యచరణ చేపట్టాలని గ్రామ సర్పంచ్ సూచించారు. గ్రామ సెక్రటరీ, ఉప సర్పంచ్ తిమ్మప్ప, హెచ్‌ఎం మల్లేష్, ఉపాధ్యాయులు జగన్నాథం, వెంకట్రాములు, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధుల నివారణ

## - 99 రోజుల ప్రగతి ప్రణాళికకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి
## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. అదనపు కలెక్టర్ కిమ్యు నాయక్





**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** పరిస రాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించ వచ్చని, కాబట్టి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా ప్రతి ఒక్కరు పరిశుభ్రత కోసం నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా వనపర్తి పట్టణంలోని ఎకో పార్క్ సమీపంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొని స్వయంగా శ్రమదానం చేసి పార్క్ పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ తట్టలు పట్టుకొని చెత్తను పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇల్లు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత ద్వారా అనేక రకాల సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలుకూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన పరిసరాల నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ సీతారాం, సిపిఓ హరికృష్ణ, డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి డి.కె అరుణ జిల్లా కలెక్టర్‌తో కలిసి హెచ్.పి. వి టీకా కార్యక్రమానికి సంబంధించిన ఇంజెక్షన్‌ను ఆవిష్కరించడంతో పాటు అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ అధికారిణి జరీనా,డి. ఆర్‌డి.ఓ నర్సింహులు, డి.ఎం.హెచ్.ఓ డా.కె.కృష్ణ, డి.ఎస్.ఓ. గంప శ్రీనివాస్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని డి.సునీత, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిని మంజుల,, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, సీనియర్ సిటిజన్ సంఘం సభ్యులు,మహిళా శిశు సంక్షేమ శాఖ సి.డి.పి.ఓలు, సూపర్వైజర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల్లో పరిశుభ్రత లక్ష్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రాధాన్యత : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ






**అచ్చంపేట సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం అచ్చంపేట మున్సిపాలిటీలోని మొదటి వార్డులో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పర్యటించి పరిశుభ్రత పనులు చేపట్టారు. పట్టణాల్లో పరిశుభ్రత లక్ష్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రధానంగా ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరు కూడా పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో పరిశుభ్రత ఉంచుకోవడం ఎంతో ముఖ్యం అని గుర్తు చేశారు. పట్టణంలోని ఆయా వార్డులలో కౌన్సిలర్ అధికారులు పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రత ఉంచుకోవడం కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ గౌరి శంకర్, మున్సిపల్ కమిషనర్ మురళి, మున్సిపల్ అధికారులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, స్థానిక నాయకులు , కార్యకర్తలు,అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# నర్సరీలో మొక్కలును పరిశీలిస్తున్న సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నర్సరీ పెంచుతున్న మొక్కలు పరిశీలిస్తూ సర్పంచ్ శిరీష మాట్లాడుతూ కలుపు మొక్కలు రాకుండా చూడాలని, నీళ్లు సరి పడే విధంగా చూసుకోవాలని, గ్రామంలో ప్రతి ఇంటికి మొక్కలును అందచేస్తామని తెలిపారు. గ్రామాన్ని పచ్చగా ఆహ్లోధకరంగా వాతావరణంలో ఉండాలని,పెద్దపల్లి గ్రామం ను మోడ్రన్ (మీూణ=జుచీ) గ్రామంగా చేయడమే నా లక్ష్యం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మినరసింహులు, వార్డు మెంబెర్స్ పరుశ రాముడు, వెంకటేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట్ జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757